# ఆలోచనకు కృషి తోడయితే అది చరిత్ర అవుతుంది!

## -యు. విశ్వేశ్వరరావును దాదాబాయి ఫాల్కే అవార్డు వరించగా ప్రపంచ తెలుగు సమాఖ్య సత్కారం చేసింది!!-

అది జూన్ 15 శనివారం సాయం సమయం 5 గంIIలకు 'కన్నెమెరా హోటలు' ముఖద్వారం పడమటి సూర్యుని సంధ్యా వెలుగులందు సింహనాదంలా తెలుగువారి పలుకులు వినిపిస్తున్నాయ్. సత్కారం చేస్తున్నది ప్రపంచ తెలుగు సమాఖ్య! సత్కరింబడుతువాడు ఉప్పలపాటి విశ్వేశ్వరరావు. ఆయన మాట్లాడుతుంటే మైకే అక్కరలేదు. పధ్నాలుగు పది హేనుయేండ్లుగా ఆయన ఏ సభల్లోనూ, ముఖ్యంగా ప్రపంచ తెలుగు సమాఖ్య సభల్లో దర్శింపబడని దిగ్గజమైనందున అరుదుగా తెలుగు సభలకు వచ్చే వారందరితో ముఖప్రాంగణం, బిన్నీహాలు సందడి చేసాయ్. నిజానికిటు 'బాటా' నుంచీ, అటు మౌంట్‌రోడ్‌లోని జెమినీ ముఖద్వారం వరకు తెలుగువారి పారి శ్రామికవాడలే ఎక్కువ. అప్పుడుండే హోటళ్ళు కూడా మారిపోయాయి. బాటాపై **హోటల్ ఎయిర్‌లైన్స్** ఉండేదనీ, మధ్యలో ఈ ప్రక్క స్పెన్సర్ కంపెనీ, కన్నె మెరా హోటల్, అంబాసిడర్ హోటలూ, బసోటా బ్రదర్స్ బేకరీ, అటు ప్రక్క శుభోదయా బిల్డింగ్స్‌లో విజయప్రభ, ప్రజాపత్రిక, జైభారత్ ద్వైవారపత్రిక, ఇండియన్ రిపబ్లిక్ ఆంగ్ల దినపత్రిక కార్యాలయం, కొసలో ఇండియా హోటల్, శుభోదయా బిల్డింగ్‌లోనే ఆంధ్రా సిమెంట్ కార్యాలయం (ఆ శుభోదయా బిల్డింగ్ కె.సి.పి. బిల్డింగై ప్రపంచ తెలుగు సమాఖ్య కార్యాలయం) ఉండేదని, ఇవి చాలా తెలుగు వాతావరణం పులుముకుని ఉండేవని చెప్పుకోవాలి. పులకించిన మనసు అటూ ఇటూ ఊగుతున్నందున వరుస క్రమం తప్పిననూ మరో విషయం అక్కడున్న మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్ స్థాపక సభ్యుల్లో తెలుగువారే ఎక్కువ. ఆయా ప్రాంతాల్లోని సినిమాథియేటర్లు తెలుగువారివే! వి. పెరుమాళ్‌చెట్టి కంపెనీ, మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ అమ్మక విభాగము, సౌత్ ఇండియన్ ఫిలిమ్ ఛాంబర్- ఇలా అడుగడుగ మేరనా ఎన్నో ఎన్నెన్నో! తెలుగువారివీ, తెలుగువారి ఆధీనంలోనివీ! విశ్వేశ్వరరావు- కె.సి.పీ- ప్రపంచ తెలుగు సమాఖ్య- అనే సరికి కేదారీనాథుడు భువనభవనాన్ని ముంచెత్తి జలాల నూరించి 'పొంగించినట్లు' నా నోటినందలి లాలాజలం ఊరి ఉప్పొంగి నాలుక, నోటి పెదవులూ దాటి వ్రాస్తున్న కాగితంపై సిరాన్నక్షరాలు శరాలుగా సంధింపబడ్డాయ్. 'మద్రాసు – తెలుగు' అనే మాటలింక నిద్రాణమయ్యాయేయని బాధపడుతున్న తరుణంలో కన్నెమరా హోటల్ ముఖ ప్రాంగణం, బిన్నీహాలు అరవైఏండ్లు పైబడి ఎనభై తొంభై ఏండ్ల పెద్దలూ ముప్పై యాభై మధ్యనున్న ముగ్ధలు వచ్చేసరికి ఆనందం అర్ణవమై, అనురాగపుటంచులు దాటింది. విశ్వేశ్వరరావును ఇప్పటితరం తెలుగువారు, తెలుగు సినిమావారూ తక్క విశ్వంలోని తెలుగువారు అందరూ ఎరుగుదురు. ఆంధ్రప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదాతలుగానీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాబాయ్ ఫాల్కే అవార్డు యిచ్చే పెద్దలుగానీ ఎరుగరు. ముంబాయిలోని దాదాబాయ్ ఫాల్కే అకాడమీవారు (ఓ ఇరవై సంవత్సరాల్నుంచీ, సినిమాలు తీయకపోతున్నప్పటికి వారు గుర్తుంచుకొని ఫాల్కే అకాడమీ అవార్డు యిచ్చారు. అందుకోవడానికి నేను ముంబాయి రాలేనని చెప్పినపుడు, వారు పట్టువిడవని విక్రమార్కునిలా ఆంధ్రా ఫిలిమ్ ఛాంబర్స్‌నో, దక్షిణభారత ఫిలిమ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్‌నో సమావేశం జరిపి యివ్వమంటాయని చెప్పారు. ఈ విషయాన్ని పసిగట్టిన ముక్త్యాల రాజుగారి ముత్యమంటి కుమార్తె, బహుపారిశ్రామికవేత్త వెలగపూడి రామకృష్ణగారి కోడలూ, వి. లక్ష్మణదత్‌గారి అర్ధాంగి, ప్రపంచ తెలుగు సమాఖ్య వర్తమాన అధ్యక్షురాలైన లIIసII ఇందిరాదత్ "మేమే ప్రపంచ తెలుగు సమాఖ్య తరఫున నక్షత్ర హోటల్‌లో బృహత్సమావేశం, బృహత్కార్యక్రమం ఏర్పాటుచేసి, ప్రదానం చేస్తామంటూ బుధజన చిత్ర దర్శకుడు కాశీనాధుని విశ్వనాథ్ చేతుల మీదుగా బహూకరించడం చూసి ఆనందించాం. శ్రీ వి. లక్ష్మణ్ దత్, కె. విశ్వనాథ్, ఇ.ఎస్. రెడ్డి, ఎనిమిదిపదులు దాటినవారమంతా సభలో ఉండటం, యం. ఆదిశేషయ్య, జె.ఎం.నాయుడు, లక్ష్మీమోహనరావు, అడ్వకేట్ రవీంద్రనాథ్, కోశాధికారి శివరామ ప్రసాద్, పి. ప్రమీల, రాధాలక్ష్మి పెరంబూరు బాబు ఆదిగాగల కార్యవర్గ సభ్యులు రావడం, పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా సభనలంకరించడం, కుమారి శ్రీవర్ధిని 'ఆదిపురుషా'యని ప్రార్థన చేసి సభ ప్రారంభం చేసిన నుంచీ, లక్ష్మీమోహనరావు సమన్వయ చాతుర్యవ్యాఖ్యానం, ఇందిరాదత్ ఉప న్యాసం, ముఖ్య అతిథి పద్మశ్రీ కె. విశ్వనాథ్ అధ్యక్ష అక్షతలు, ఆదిశేషయ్య వందన సమర్పణ వీటి మధ్య సన్మాన గ్రహీత విశ్వేశ్వరరావు ఇందిరాదత్‌ను అమ్మాయనీ, ప్రపంచ తెలుగు సమాఖ్య తన చేతులతో నాటిన మొక్క మహా వృక్షమైందని అలాంటి సంస్థ నుంచే తాను సత్కారం అందుకోవడం సంతోషంగా ఉందంటూ, **ఎవరినీ నొప్పించక, తాను నొవ్వక, అనవసర మాటలు పొరలుకుండా పొందికగా మాట్లాడుతూ, ఆలోచనకు కృషితోడైనపడు రేపు అది చరిత్ర! అవుతుందనే దివ్యభాషణమును** ప్రశంసిస్తూ, సమాఖ్యతో సరిసమానంగా ఎదిగిన, ఎదిగిననూ ఒదిగి ఉన్న 'ప్రముఖాంధ్ర' సత్కారం చేసిన వారినీ, సత్కారం అందుకున్నవారినీ అభినందిస్తూ స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీ మహీశాం –అంటూ లోకాసమస్తాం స్సుఖినోభవన్తుః అంటున్నాం. ●



విశ్వేశ్వరరావును సన్మానిస్తున్న కె.విశ్వనాథ్, ప్రపంచ తెలుగు సమాఖ్య నిర్వాహకులు


బలం చేకూర్చి, భయం, పిరికి, పిశాచ, సర్పదోషాలను నివారించే

**నరసింహ స్వామి ఉంగరం**

ధర రూ. 400/- మాత్రమే Narasimha Swamy Ring



సన్నగా, బక్కపల్చగా ఉన్నవారు, ప్రతి విషయానికి భయపడేవారు ఈ ఉంగరాన్ని ధరిస్తే బలం, ధైర్యం కలుగుతుంది. ఈ ఉంగరం ధరించడం వల్ల కారాగారవాసం, దాస్యం వంటివి నిర్మూలించబడతాయి. ప్రహ్లాదునికి రక్షణ నిచ్చిన ఈ స్వామి, ఈ ఉంగరం ధరించిన వాళ్ళకు సర్వకాల సర్వావస్థలలోనూ తోడూనీడై కాపాడుతాడు. ప్రతి రోజు "ఓం శ్రీం హ్రీం క్లీం ఐం శ్రీ నృసింహ స్వామి దేవతాభ్యో నమః" అనే మంత్రాన్ని పఠించి, ఈ ఉంగరాన్ని తాకితే వారికి ఎదురనేది ఉండదు. చేతబడి, బాణామతి, చిల్లంగి, దృష్టి, సమ్మోహనం, వశీకరణం ద్వారా కలిగే దోషాలను ఇట్టే నివారిస్తుంది. బుద్ధిమాంద్యం వున్నవారు, చురుకుదనం లేనివారు, చదువులో అంతగా రాణించని విద్యార్థులు, జన్మతహ మెదడు ఎదుగుదల సరిగా లేక తెలివితేటలు కరువైన వ్యక్తులు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే అన్ని శుభాలే కల్గుతాయి. ఉగ్ర నక్షత్రజాతకులైన శతభిషా, ఆరుద్రా, జ్యేష్ఠా, స్వాతి, విశాఖ, పూర్వాభాద్ర వారు తమ నక్షత్రానికి ప్రతీకైన ఈ నరసింహస్వామి ఉంగరాన్ని ధరిస్తే కార్యసిద్ధి కలుగుతుంది. సర్పశాపాలు, సర్పదోషాలు, కుజదోషాలు వున్నవారు ఈ ఉంగరం ధరించడంవల్ల ఈ దోషాల ప్రభావం ఉండదు. జన్మతః జాతకంలోని మూడొవ ఇంటిలో శుభగ్రహం ఉండేవాళ్ళకు ధైర్యం ఉండదు. ఇటువంటి వారు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే వాళ్లకు మంచి ధైర్యం లభిస్తుంది. వాతరోగాలున్నవారు, ఉన్మాదము, పిచ్చి వంటి అవలక్షణాలున్నవారు ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. అంటే వాతంవల్ల వచ్చే కండర, హృదయ వ్యాధులు దీనితో నిర్మూలించబడతాయి. ఇంట్లో ముగ్గురికి రాహుదశ నడుస్తున్నప్పుడు వారు ఈ ఉంగరం ధరిస్తే శుభాలను పొందుతారు. తులారాశిలో రవి ఉన్న వ్యక్తులు దీనిని ధరించడంవల్ల తండ్రితరపు ఆస్తి లభించడమేకాక, తండ్రితో సఖ్యత ఏర్పడుతుంది. రాహువు శుక్రునితో కల్సి మిధునరాశిలో ఉంటే పిశాచ పీడలుంటాయి. అంటే వీళ్ళకు పీడకలలు, ఎవ్వరూ చూడలేనటువంటి దృశ్యాలు కన్పిస్తుంటాయి. వీటిని నివారించడానికి ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. డా॥ బల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM BAKTHITODAY

:09840259871,04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

# ఐదేండ్ల క్రితం తిరుచ్చిలో జరిగిన తెలుగు మహాసభ



## జాతీయస్థాయిలో జరగాలి : అప్పటి మంత్రి కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్

మేం తాతల కాలంలో వచ్చిన తెలుగు వాళ్లమే. మేం మాట్లాడే తెలుగు ఇక్కడ చాలా మందికి అర్థం కాదు. అందుకే ఎప్పుడూ తమిళ పదాలే వచ్చేస్తూ ఉంటాయి. తెలుగువారు ఎక్కడెక్కడో వున్నా ఇప్పుడు ఈ పండుగ మాత్రం తెలుగు వారిని ఒకచోటికి చేర్చించింది. భాష, సంస్కృతి, కళలకోసం కులాల మధ్య అడ్డుగోడ తొలగిపోయినది. 400 సంవత్సరాలుగా తెలుగు, తమిళ ప్రజల మధ్య సోదరభావమే కొనసాగుతూ వుంది. తెలుగువారంతా వారి భాషను, సంస్కృతిని బ్రతికించుకుంటు న్నారు. ఇకపైన కూడా ఇదే సోదరభావం కొనసాగాలి. తమిళనాడులో ఉంటున్నాం కాబట్టి బైట తమిళంలో మాట్లాడుకున్నా ఇళ్లలో మాత్రం తెలుగులోనే మాట్లాడుకుంటాం. ఎన్నికల సమయంలో నేను నా ప్రాంతంలో వుండే తెలుగువారిదగ్గర తెలుగులో మాట్లాడే ఓట్లు అడుగుతాను. ఇప్పుడు తిరుచ్చి నగరంలో ఒక ఇండోర్ హాలులో జరిగిన ఈ తెలుగు జానపద కళల పండుగ ఇకపై జాతీయ స్థాయిలో విస్తృత మైదానంలో జరగాలి. అందరం కలిశాం గనుక మరింత భారీ స్థాయిలో నిర్వహిద్దాం. నా ప్రాంతంలో జరిపినట్లయితే నా నుంచి పూర్తి సహాయ సహకారాలు వుంటాయి. నేనే ముందుండి నడిపిస్తాను.

## ఆసక్తి ఉన్నవారందరికీ నేర్పిస్తాం అని ఆనాడు వేణుగోపాల రెడ్డి (తెలుగువాణి మేనేజింగ్ ట్రస్టీ) అన్నారు!

తెలుగు భాషను నేర్చుకోవాలన్న ఆసక్తి వుండాలే గానీ మేమే మీ దగ్గరకు వచ్చి ఉచితంగా నేర్పిస్తాం. రాయడం, చదవడం, మాట్లాడడం అన్నీ చేయడం ద్వారా తల్లి భాషను పదికాలాలపాటు పరిరక్షించుకోగలం. ఆంధ్రకు వెలుపల వున్న అనేక తెలుగు కుటుంబాల తరాలు మారిపోవడంతో రాయటం, చదవడం మర్చిపోయారు. కానీ మాట్లాడుతూనే వున్నారు. అలాంటి వందలాది కుటుంబాలను తెలుగువాణి ట్రస్టు నాలుగేళ్లుగా కలుస్తూ తెలుగులో రాయటం, చదవడం నేర్పించింది. రోజుకు రెండు గంటల చొప్పున సమయాన్ని కేటాయిస్తే నెలరోజుల్లోనే నేర్చుకోవచ్చు. తెలుగు రావటం లేదంటూ మాట్లాడటానికే వెనుకాడుతున్నాం. ఆత్మన్యూనతకు లోనవుతున్నాం. దీన్ని విడనాడాలి. తప్పులున్నా తెలుగులోనే మాట్లాడుతూ ఉండాలి. సిగ్గుపడకూడదు. ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే వారిధి తెలుగేనంటూ తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి అన్నాదురై వ్యాఖ్యానించారు. పార్లమెంటులో జరిగిన చర్చలో అన్నాదురై చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ రికార్డులలో ఉన్నాయి. తెలుగును అధికార జాతీయ భాషగా చేయాలన్న డిమాండును ఆయన నలభై ఏళ్ల క్రితమే పార్లమెంట్‌లో పెట్టారు.


We Provide your comfortable Stay and Tasty Food

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com


## తమిళనాడులోని కళారూపాలను బ్రతికించుకుందాం:

**ఆవుల మంజులత, మాజీ వి.సి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం**



దక్షిణాది రాష్ట్రాలోని తెలుగు కళల్ని ఒకే వేదిక మీదికి తీసుకురావడం మామూలు విషయం కాదు. ఈ కార్యక్రమం వెనుక వున్న ఆలోచన, కృషి, అవిశ్రాంత పట్టుదల, ఇవన్నీ అభినందనీయం. తెలుగు భాష సంస్కృతి తమిళ ప్రాంతంలో జానపద కళల రూపంలో సజీవంగా ఉంది. అయితే ఉన్నత వర్గాల ప్రజల్లో కాకుండా అణగారిని, క్రింది వర్గాల్లో మాత్రమే ఇది బ్రతుకుతోంది. ఈ కళలను ఇకపైన కూడా ఇదే రీతిలో బతికించుకోవాలనుకుంటే ఈ వర్గాల ప్రజలను మనం ప్రోత్సహించాల్సిఉంటుంది. వీరి వల్లనే ఈ కళారూపాలు బతికి ఉంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 150 కళా రూపాలు వున్నాయి. వీటిలో చాలవరకు అంతరించి పోయే స్థితిలో వున్నాయి. వీటిని కాపాడటం కోసం తెలుగు సంఘాలు, సంస్థలు సమిష్టిగా కృషి చేయాలి. ఈ కృషికి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అవసరమైతే ఆర్థిక సాయం కూడా చేస్తుంది. ఈ కళల ప్రదర్శనలు పండుగులు, ఉత్సవాలు, కార్యక్రమాలతో సరిపెట్టకుండా వీటిని రికార్డు చేయాలి. అక్షరరూపం కల్పించాలి. వీటి వెనుక చరిత్ర వెలికితీయాలి. మరింత లోతుగా పరిశోధన జరపాలి. ఎల్లకాలం వీటిని నిక్షిప్తం చేయాలి. ఈ ప్రయత్నాలకు అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చొరవతీసుకుంటాను. వ్యవహారికి తెలుగు నేర్పించడానికి ప్రయత్నించాలి. రాయడం, నేర్పడం చేయాలి. తెలుగు సంఘాలు ఇందుకు పూను కోవాలి. ఇలాంటి ప్రయత్నాలన్నింటికీ మా విశ్వవిద్యాలయం ముందుంటుంది. చరిత్రను నిక్షిప్తం చేయడం మన తెలుగువారికి అంతగా చేతగాదు. అందుకే చాలా కళలు, సంస్కృతి చరిత్ర పుటల్లో లేకుండా పోయాయి. ఇప్పుడు చాలా మంది ముఖ్యంగా ఉన్నత వర్గాలవారు పాశ్చాత్య సంస్కృతివైపు వెళ్లిపోతున్నారు. ఈ మేరకైనా మన కళలు వున్నాయంటే అందుకు కారణం అణగారిన వర్గాల వారే. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన సంస్కృతిని నేటి తరంవారికి అందించగలం.

## జై జవాన్! సైనికులు జిందాబాద్!

హిమాలయ క్షేత్రస్థలాల్లోని ముఖ్యంగా కేదారీనాథ్, చార్‌ధామ్‌ల్లో సంభవించిన ప్రళయం మనుష్యులు (అంటే నాయకుల దురాశాఫలితమే!) అమాయక భక్తశ్రేణిని హిమఖండం తనలో కలుపుకున్నది. దేశాన్ని శత్రుభయంకరత్వాన్నుండీ రక్షించేవారు



హిమప్రకృతీ విలయం నుంచీ ప్రాణాలకు తెగించి అసంఖ్యాకులను రక్షించారు.

**శతంజీవ శరదో వర్ధమానః**
**శతం హేమంతచ తమ్ వసంతాన్**

అంటూ సహాయమందచేసిన భారత సైన్యావళిని వందలు వేల సంవత్సరాలు వర్ధిల్లాలని భగవత్ప్రార్థనం చేస్తున్నాం. రాజకీయ కొ(కా)ట్లాటలతో బాధితులను పట్టించుకోని వారి పీడ విరగడం అవ్వాలనీ, దేశ ప్రజలకు మేలు కలగాలనీ దేవుణ్ణి ప్రార్థన చేస్తున్నాం! ●

ఉత్తర దక్షిణ భారతాల్ని కలిపే వారధి తెలుగే అన్నాడు అన్నాదురై! తెలుగును అధికార జాతీయ భాషను చేయాలని నలభైఏండ్ల క్రితం పార్లమెంటులో ప్రతిపాదించారు.

– మరచిపోయిన తెలుగుబిడ్డా! ఒక్కసారి 'ఆంధ్రజ్యోతి' 2008 సంవత్సరపు జూలై 7 సోమవారం తమిళనాడు అనుబంధంలోని 5వ పేజీ చూడండి!

# తాపీ ధర్మారావు గారిని ఆదర్శంగా చేసుకునే పత్రికా రంగ జీవితంలో ప్రవేశించాను!!

## - తగినట్లుగానే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు తాపీ వారి స్మారక అవార్డునిచ్చారు! -

మే 8వ తాపీ వారి 40వ వర్ధంతి

గడచిన మే నెల 8వ తేదీకి బహుముఖ ప్రజ్ఞాశీలి తాపీధర్మారావు దేహం విడిచి, నలభై సంవత్సరాలవుతుంది. ఎందరు వారిని తలచుకున్నారో తెలియదు గానీ, నేను 'మే' 2013 సం॥ము 8వ తేదీని వారి సంస్మరణ వ్యాసమును 'ప్రముఖాంధ్ర'లో వివరించనందుకెంతో బాధపడుతున్నాను. తెలుగు పత్రికా రంగంలోగానీ, సినిమా సాహిత్యరంగంలోగానీ, వారి స్థానానికికో ప్రత్యేకత ఉన్నది. వారి ప్రత్యక్ష పరిచయం పొంది, వారిని ఆదర్శంగా తీసుకుని, సినిమా రంగంలోను, సినీ పత్రికారంగంలోనూ కాలిడి, నాలో ఉన్న బిడియాన్ని సొంతం పోగొట్టుకున్నాను. సారథీ పిక్చర్చు కార్యాలయంలోనూ, బి.ఏ. సుబ్బారావుగారి కార్యాలయంలోనూ వారి నెక్కువగా కలుసుకుని సంభాషించిన సందర్భాలు కోకొల్లలు. వారు కొత్తగా వస్తున్న రచయితల్ని ఉదారస్వభావంతో, ఉత్తేజపరుస్తూ మాట్లాడేవారు. వారు కుమారులు మోహనరావు, అహోబలరావు, చాణుక్యలు ఎక్కువగా సారథీ కార్యాలయంలో (త్యాగరాజనగర్) బర్కిట్ రోడ్డులో ఉండేది. తరచూ కలిసేవారం. వారి నందరూ 'తాతాజీ' యని ఆప్యాయంగా పిలుస్తుంటే, నేనూ వారితో 'కోరస్' కలిపినట్లు గొంతు కలిపేవాణ్ణి. వారి అబ్బాయి మోహనరావు సారథీ చిత్రాల నిర్మాణ కార్యకలాపాలను చూస్తుండేవాడు. నేనూ ఆయన స్నేహితుణ్ణే! ఆఖరివాడు చాణుక్య అప్పుడే దర్శకత్వ శాఖలో ప్రవేశించి- ఎన్టీరామారావు, ఎంజి రామచంద్రన్, దిలీప్‌కుమార్ వంటి మేటి కథా నాయకుల చిత్రాలను దర్శకత్వం వహించే స్థాయి దర్శకుడయ్యాడు. అప్పుడుకూడా చాణుక్యను 'చారు' అని ప్రియంగా పిలిచేవారం. మాతో స్నేహితుడుగా కలిసిపోయేవాడు. మేటి దర్శకుడయ్యాక కూడా చాణుక్యలో అహంభావం ఆవగింజంత కూడా చేరలేదు. విజయా ప్రొడక్షన్సూ చిత్రాల దర్శకత్వం చేస్తున్నపుడు చాణుక్యతో సన్నిహితత్వం పెరిగింది. ఆయన దర్శకత్వం వహించిన 'సి.ఐ.డి.' చిత్రానికి వెండితెర నవల కూడా వ్రాసాను. ఇలా 'తాతాజీ' కుటుంబంతో నాకు చెలిమి పెరిగింది. ఆనాటి ఆత్మీయతలు ఆ తరంతోనే పోయాయి.



తాపీ ధర్మారావు

'తాతాజీ' భావాలు, పరిచయాలు నాకూ కొన్ని సంక్రమించాయ్. శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతి స్వాములవారు 1926లోనే తాతాజీకి 'ఆంధ్ర విశారద' బిరుదు ప్రదానం చేసారు. అలానే 1972 సంవత్సరంలో మద్రాసులోని ఆయురారోగ్య ఐశ్వర్య పీఠాధిపతులు శ్రీశ్రీ స్వామి వేంకటేశ్వరానంద నాకు 'విద్యా విశారద' బిరుదు ప్రదానం చేసారు. అంటే ధర్మపీఠాలతో 'తాతాజీ' వలెనే సత్కారాలు, బిరుదు ప్రదానములు లభించాయ్. ఇలా కొన్ని సామీప్యాలు మా మధ్య ఉన్నందువల్లనో ఏమో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఉన్న డా॥ ఆవుల మంజులతగారు నాకు తాపీ ధర్మారావు స్మారక పురస్కార ప్రదానం చేయడమొక పత్రికా రచయిత విజయంగా భావిస్తున్నాను. మద్రాసులో 1953 సం॥ము నుంచీ స్థిరనివాసం ఉన్న నన్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు విద్యాలయం 'పురస్కారం'తో గౌరవిస్తుందని ఊహించలేదు. సత్కారం పొంది 'ధన్యోస్మి' అనుకున్నాను. ఆ అనుబంధమేమో, మైకమో ఒకసారి నేను పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో మిత్రులు రావూరి భరద్వాజ (గెడ్డాలు మీసాలు పెంచిన తరువాత తొలిసారిగా చూడడం) చూచి తాపీ ధర్మారావుగారిని చూచినంతటి సంబరపడ్డాను.

తాపీ ధర్మారావు నాయుడు పూర్తి పేరయినప్పటికినీ ఆయన ఎక్కువ మందిచే 'తాతాజీ' యనే పిలువబడ్డారు. ఎప్పుడో ఆయన 'రైతుబిడ్డ' సినిమాకు పాటలు వ్రాసినా, 'పల్లెటూరి పిల్ల', 'భీష్మ' చిత్రాలలోనే ఆయన రచనా చాతుర్ని గ్రహించాను. రెండిటిలోనూ నన్ను అమితంగా అభిమానించి, సినిమా పత్రికా సంపాదకునిగా మలచిన నటరత్న ఎన్టీ రామారావుగారే కథానాయకులు కావడంతో ఆ చిత్రాలను పడిపడి చూసాను.

ధర్మారావు నాయుడుగారు 1887వ సం॥ము సెప్టెంబర్‌నెల 19వ తేదీన ఒరిస్సాలోని బరంపురంలో డా॥ అప్పన్న, నరసమ్మ దంపతులకు జన్మించారు. వీరికి మరి ఇరువురు సోదరులు, ఇరువురి సోదరీమణులు. బరంపురంలో జన్మించడం వల్లనోయేమో, వీరికి వ్యవహారిక భాషోద్యమవేత్త గిడుగు రామమూర్తి పంతులుగారి ప్రభావం ఉన్నది. పంతులుగారు నాయుడుగారి గురువులనే చెప్పాలి. కొంత ప్రాథమిక విద్యాభ్యాసం బరంపురంలో జరిగినా, ఉన్నత విద్యాభ్యాసం మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో జరిగింది. బిఏ పట్టాను అక్కడే గ్రహించారు. 1902లో వీరికి అన్నపూర్ణమ్మగారితో వివాహం జరిగింది. వీరి తొలిరచన 1911 సం॥ములో 'ఆంధ్రుల కొక మనవి' అనే రచనతో ప్రారంభమైంది. 1938 సం॥ములో 'మాలపిల్ల'కూ, 1939 సం॥ములో 'రైతుబిడ్డ'కు పాటలు వ్రాయడం జరిగింది. ఈ రెండూ అభ్యుదయభావ చిత్రాలే. అలా ఆయన 250 పాటల్ను తెలుగు చిత్రాలకు వ్రాసారు. మాటలు, పాటరచయితగా ఆయన సినిమా రచన సాగింది. ఈ మధ్యకాలంలో పలు ఉద్యోగాలు చేయడంతోపాటు పలు పత్రికల సంపాదకత్వం వహించారు. జనవాణి, కాగడా, సమదర్శిని, కొంటెగాడు వంటి పత్రికలు ప్రధానమైనవి. ఒక్క 'జనవాణి' పత్రిక అదైనా పాతది చూసాను. 'కాగడా' తాపీ వారి పత్రికైనా చూడలేదు. అదే 'కాగడా' పేరుతో కె. కామేశ్వర శర్మగారి పత్రికను చూడడం జరిగింది. వారే 'కాగడాశర్మ'గా ప్రాచుర్యంలోకి రావడం, సమకాలికుడు కావడంతో వారిదే ఆ 'కాగడా' పత్రిక అనుకున్నాను. 'తాతాజీ' వారి 'కాగడా' చూడటం తటస్థించలేదు. 'తాతాజీ' గారితో పరిచయం అయ్యేనాటికి వారు సినిమా రచయితలని మాత్రమే తెలుసు. వారు 1943 సం॥ములో జరిగిన మొదటి అభ్యుదయ రచయితల సభకు అధ్యక్షత వహించారన్నది కూడా నాకు ఎరుక కాని విషయమే! అప్పటికి నేను పాలకొల్లులో విద్యార్థి దశలోనే ఉన్నాను. పత్రికా రచయితలను ఆదర్శంగా తీసుకుని పెద్ద పత్రికా సంపాదకుణ్ణి కావాలని 'చిట్టిబాబు' వ్రాత పత్రికను ప్రారంభించాను. అది రెండు దశల పత్రికయింది. విద్యార్థి దశ చివరి రోజులలో పిల్లల పత్రికగా ముద్రణా రూపంలో వచ్చింది. గొంగళీపురుగు సీతాకోకచిలుకైనట్లు తరువాత స్థానిక రాజకీయాల పత్రికయినది.

తాపీధర్మారావు నాయుడు చేమకూరి వేంకటకవి రచించిన 'విజయ విలాసం' కావ్యానికి హృదయోల్లాస వ్యాఖ్యకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డునందుకున్నారు. ఆయనలో పత్రికా రచయిత, సినిమా మాటలు పాటల రచయిత, భాషాపండితుని వంటి బహుముఖ ప్రతిభ ఉన్నప్పటికినీ, హేతువాదంపై కూడా మనసు పెట్టి సంఘసంస్కర్తగా, అభ్యుదయ రచయితగా పేరుతెచ్చుకున్ననూ, అపారమైన మాతృభాషాభిమానం, కళలపై సంస్కృతిలపై ఎడతెగని అభిమానం ఉండేది. కాలం మార్పుకు అనుగుణంగా వచ్చిన చిత్రాలకు రచనం చేసిన ప్రత్యేకత వారిదే. యువతరంతో కలిసిమెలసి ఉండిన సంస్కృతీవారిదే! ●


SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# తమిళనాడు తొలి పౌరుడు
## రోష ఆవేశాలను సంతోష సత్సంగ తరంగాలుగా, ఆచరణపరంగా ఆనందనంద
# రోశయ్య వందితుడయ్యారు!!



కొణిజేటి రోశయ్య– ఎంతటి ఆజానుబాహుడో, అంతకు మించిన అనంత కాలం రాజకీయ బాహుళ్యంలో రాటు తేరిన మనిషి. ఆయుర్వేదవైద్యంలోని 'రసరాట్టు' అన్ని రుగ్మతలూ కుదుర్చినట్టు ఐదారు దశాబ్దాలు ప్రతిపక్షంలో ఉన్నపుడు పాలకపక్షాన్నీ, పాలకపక్షంలో ఉన్నపుడు ప్రతిపక్షాన్నీ 'చెడుగుడి' ఆడించినట్టు నోరాడి నూరామడలు తరిమినా వారి ముఖబింబంలో ఆనందాన్నే పండించారు గాని ఆవేదన కనిపించలేదు.

ఆర్థికమంత్రిగా ఆయనెప్పుడూ అప్పుల పట్టికకు ఎగబ్రాకలేదు. అప్పుచేసి పప్పుకూడు భుజించే స్థాయికి ఖజానాను తీసుకుని పోలేదు. ఆయన ప్రభుత్వానికి, ప్రజలకూ ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రికీ, అధిష్టానికీ హార్థికమంత్రి, ప్రతిపక్ష నాయకులకు పేగులు లెఖ్ఖపెట్టే మంత్రికాబట్టే– రోశయ్య కోరకుండానే అధిష్టానం ఆయన్ను ముఖ్యమంత్రిని చేసింది. కానీ కొంతమంది ఆ పార్టీ నాయకులే ఆయన ఆ ఉన్నతస్థానానికి రావడానికి యిచ్చగించలేదు. కుళ్ళికుళ్లి తుళ్లి ఏడ్చారు. రోశయ్య కెపుడూ తన వర్గమంటూ లేదు. గ్రూపు రాజకీయాలు ఎరుగడు. తెలంగాణా నాయకులు ఇదే మంచి సమయంగా భావించి కల్లోలము సృష్టించారు. వయసు మీరి సుఖంగా ఉండవలసిన ప్రాణాన్ని చక్రబంధంలో ఇరుక్కోవడం ఎందుకని, తన్ను విడిచిపెట్టండని కేంద్రానికి మొరపెట్టారు. (నాకేమో ముప్ఫైఏండ్ల క్రితం– మీరు ముఖ్యమంత్రి అయితే చూడాలని ఉన్నది అన్నమాట ఫలించిందనీ సత్యమైందనీ సంతోషం, ఆయనతో ఆ మాట అంటే 'విధి'యని ప్రత్యుత్తరం యిస్తూ సంతోషించనూ లేదు. పొంగిపోనూ లేదు.) ●



ముఖ్యమంత్రి జయలలితతో....





విజయకాంత్ అభినందనలు అందుకుంటూ

*రోశయ్య పండితుడు గాకపోయినా తెలుగు భాషపై ఆయనకు మంచి పట్టున్నది. అనర్గళంగా అక్షర సంపుటిలోని అచ్చుల సుమసుర గుచ్ఛాన్ని అలాగే శ్రోతల మదిలో మాలగా వేసేస్తారు. అచ్చ తెలుగు స్వరార్ణవం, తెలుగువాని పంచెకట్టు, ఆ నిడివి చేతుల లాల్చీ, ఆ పైన ఒక ఉత్తరీయం, కోలగా ఉన్న ఆ మోముపై గోళంగా ఓ చిరునగవు. చిక్కని, సొక్కని శరీరం, గళముల దారుఢ్యం– వెరశి పదహారణాల తెలుగువాడు!*

### తమిళనాడు గవర్నర్‌గా రాణింపు!

*ముఖ్యమంత్రి పదవిని విడిచిపెట్టి తరువాత కేంద్ర అధిష్టానం రోశయ్యను విడిచిపెట్టలేదు. వెంటనే తమిళనాడు గవర్నర్‌గా నియమించింది. తమిళనాడు గవర్నరు పదవి అంత సామాన్యమైనది కాదు. ఏదో ఓ పార్టీకి గొడుకు పట్టాలి. పదవిలో ఉన్నవారికి గొడుగు పట్టినా ప్రమాదమే. ప్రతిపక్షంలోని వారికి గొడుగుపట్టినా ప్రమాదకరమే. పదవిలోకి వచ్చి సంవత్సరం దాటింది. ఎవరికీ గొడుగుపట్టకుండా, అధికార అనధికార నాయకుల మన్ననల్ను పొందుతున్నారు. ఎందరో తెలుగువారు మద్రాసు గవర్నర్లుగా వచ్చారు. ఎవరో ఒకరి హస్తలాఘవంలో చిక్కుకుని, చిక్కుల విప్పుకోలేక పదవులకు శాల్యూట్ చెప్పి వెళ్లిపోయారు. అలా చిక్కుకోని చిక్కడు రోశయ్య ఒక్కడే!*

*రోశయ్య దైవభక్తిపరుడు. ఇటీవల వివాహపు షష్టిపూర్తి (63 సం॥ల వైవాహిక జీవితం అయినా షష్టిపూర్తి వైశిష్ట పదాన్ని ఉపయోగించవచ్చు) సాయి ఆలయంలో జరుపుకున్నారు. దాంపత్యపరంగా నూరేండ్ల ఉత్సవం చేసుకోవాలని ఆశీర్వదిస్తున్నాం.*

# ఆదిలో అన్న సమారాధనకు శ్రీకారం చుట్టినది జిల్లెలమూడి అమ్మే

# నిరతాన్నదానము చేస్తూ నీ బొజ్జ నిండాలిరా! ఆకలికి గురిగాకురా!



## - అన్న 'అమ్మ' జిల్లెలమూడి అనసూయమ్మ! -

శబ్ద, అర్థ, సుస్వర సరస్వతీ అనుగ్రహభాషణలు, సంస్కృతాంధ్ర హిందీ భాషలలోని తెలుగు అక్షరం 'అ' చివరికి అక్షఌం 'అం'– ఈ రెండు 'అ ఉ అం' అనబడే 'ఓం'కారమైన 'అమ్మ'కు ప్రతీకలు, 'అమ్మ' అంటే 'అన్నం' పెట్టేది అన్నసారంతో ప్రాణులను ఎదిగింపచేసే అమ్మ ప్రణవస్వరూపం, ఆ ప్రణవ స్వరూపం వెలసి మనమధ్య మెలిగి అపార మాతృత్వం పంచి, పెంచి అదృశ్యరూపంలో ఉన్న తల్లి జిల్లెలమూడి అమ్మ.

ఆ 'అమ్మ' అన్నదాన వితరణ కాశ్రయం కల్పించే భవనానికి తిరుమల తిరుపతి దేవస్థానములు 'కోటి' రూపాయలు ఇవ్వడం కోటి 'ఆర్తజనుల ఆకల్ని తీర్చడమే! కేంద్రమంత్రిణి పనంబాక లక్ష్మి జిల్లెలమూడి అమ్మ 'అన్నపూర్ణ మందిరం' దర్శించి, తన అమాత్యశాఖ వనరుల నుంచీ ఐదు లక్షల రూప్యముల విరాళమ్విడం కూడా 'అమ్మ' సంకల్పమే!

భారత భారతి హృదయాన్ని చేతలందు చూపిన ఈ ఇరువుర్నీ టి.టి.డి, పనంబాక లక్ష్మిలను చేవగల ఉదారులని ప్రశంసిస్తున్నాం.

–ఎవరు ఎవరికిచ్చారు! అమ్మకు బిడ్డలు యిచ్చారు. ఆ బిడ్డలకు ఆ జన్మాంతమూ అన్నపు లోటు లేకుండా అమ్మ చూస్తుంది!!

అమ్మలను గన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ సురారులమ్మ చాల పెద్దమ్మ– కడుపార బుచ్చిన అమ్మ– అన్నదీ ధీరకవితాశీలి బ–మ్మెర పో–తన అమాత్యుడు సుమా! ధీయుతురాలార వినండి!

**సందేహంలేని సందేశమే సూత్రం!** అదే బ్రహ్మసూత్ర సంక్షిప్తత! అన్నది అమ్మ. ●

# హాస్యనటులు అ(తి)పహాస్యం చేయకుంటే నటస్థాయి నాలుగు కాలాలపాటుంటుంది!

తెలుగు తమిళభాషా చిత్రాలు కవలపిల్లలవంటి అక్కచెల్లెళ్ళు. వీటి తొలిచిత్రాల దర్శకత్వం వహించినది తెలుగువాడు హెచ్.ఎం.రెడ్డి. సుడులు తిరిగిన ఆయన రెండు మీసాలు రెండు భాషాచిత్రాలకు సవ్యసాచి శరసంధానంలా నాందీగీతం పలికించింది. క్రమేణా ఆ బాట ఏడున్నర దశాబ్దాల వరకూ కొన సాగింది. తెలుగులో విజయవంతమైన చిత్రాన్ని అదే నిర్మాత తమిళంలో నిర్మించడం, తమిళంలో విజయవంతమైన చిత్రాన్ని తెలుగులో నిర్మించడం, లేదా ఒకే కథాచిత్రాన్ని రెండు భాషల్లోనూ ఒకేసారి నిర్మించడం మద్రాసు కోడం బాకం లోని ఆంధ్రా హాలీవుడ్‌లో జరుగుతుండేది. ఆ సాంప్రదాయంలోని కథానాయకుని సరసన ఒక హాస్యనటుడు ఉండాలనేదీ రెండు భాషలవారు అమలు పరిచేవారు. దానితో హాస్యనటులు ప్రేక్షకుల్లో ప్రాచుర్యం చెందడంతో హాస్యనటులను కథానాయకులుగా చేసుకుని కథా చిత్రాలు నిర్మించడం ఐదు పదుల దశకానికి ముందే ప్రారంభమైంది. ఎన్నో సాంఘికాభ్యు దయ చిత్రాలు నిర్మించిన వాహినీవారు అలనాటి మేటి హాస్యనటుడు కస్తూరి శివరావును పెట్టి **'గుణసుందరి కథ'**ను నిర్మించడం జరిగింది. ఈ చిత్రంలో శివరావుతోబాటు కొందరు హాస్యనటీనటులను తెరకెక్కించడం, వారు కూడా దశాబ్దములపాటు హాస్యంతో ప్రజల్ని రంజింపజేయడం జరిగింది. ఆ రోజుల్లో రేలంగి తెరపై కనిపిస్తేచాలు, పొట్టచెక్కలయ్యేట్టు నవ్వేవారు. హాస్యనటుల గ్లామర్ పెంచినవాడు రేలంగే! చాలా కాలం చివరి శ్వాస వరకూ రేలంగి, రమణారెడ్డి, రాజ్ బాబు, పద్మనాభం గారలు పరిశ్రమ నేలారు. చిత్రా లను కూడా నిర్మించారు.



నల్లరామ్మూర్తి సీతారాం, రమణారెడ్డి (కుటుంబరావు), జోగారావు, లంకసత్యం, బాలకృష్ణ, అల్లురామలింగయ్య, వంగర వెంకట సుబ్బయ్య, గోబేరు సుబ్బారావు మిణుకుతారల్లా జంటగా నటించి ఖ్యాతి గడించారు. మధ్య మధ్య మెరుగుల్లా వచ్చి వెళ్లినవారూ ఉన్నారు. నవరసాల్లో హాస్యమనునది ప్రధానం. హాస్య నటుడు ఎంతగా నవ్వించగలిగితే ప్రేక్షకుడి కంతసంతృప్తి కలుగుతుంది. వారు తిరిగి పగలబడి నవ్వుతారు. తద్రీత్యావారి ఆరోగ్యం బాగుపడుతుంది. మొఖంలోని రెండు దవడలు, పలువరుసలూ, పెదవులూ, కనుబొమలూ, వీనులు అన్నిటిలోనూ చైతన్య మేర్పడుతుంది. హృదయం ఉప్పొంగి, బాధను అధఃపాతాళానికి తొక్కివేస్తుంది. అందుకే **నవ్వడం ఒక భోగం, నవ్వకపోవడం ఒక రోగం అన్నారు తెలుగు చిత్రాల రచయిత దర్శకుడైన జంధ్యాల.** అప్పట్నుంచీ, ఇప్పటివరకూ 70 మంది హాస్య నటులు సినిమా రంగానికి వచ్చి ఉంటారు. అంతగా హాస్య నటీమణులు తెలుగులో రాకపోవడం, వర్తమానకాలంలో ఒక్కరూ తెలుగు హాస్యనటీ (ర)మణులు లేకపోవడం విచారకరం. మరొకసారి, మరొక సంచికలో హాస్యనటుల గురించి తెలుసుకుందాం. ●






భారతీయ సినిమాలో వెలుగుజిలుగులు చిందినది తెలుగు సినిమాయే. ఐతిహాసికపు నీతి నియమాలను ధ్యేయంగా పెట్టుకుని కలకాలం నిలిచిపోయే దృశ్య కావ్యాలుగా తీర్చిదిద్దిందంటే కారణం స్వార్థ ప్రయోజన దృష్టిలేకపోవడం, కళాదృష్టి కలిగి ఉండడం, వంశపారంపర్యంగా తామే ఉండాలనుకోకపోవడం, నటనలో, సాహిత్యంలో, సంగీతంలో, నృత్యంలో సాంప్రదాయతను పాటించే నిష్ణాతులకు పని కల్పించడం, కులరాజకీయాలకు అవకాశం యివ్వక పోవడం, ప్రాంతీయాభిమానం లేకపోవడం, రాజహేంద్రవరంలో చిత్రాలు నిర్మించినప్పటికినీ చిత్రశిల్ప, సంగీత, సాహిత్య కళాభిజ్ఞులను కులప్రాంత బేధములు పొడసూపని వైవిధ్యాన్ని, 40, 50, 60 దశకాల్లోనే చూపించారు. ప్రయోగాత్మకపు విధానాలకు పెద్దపీట వేసారు. రాజమహేంద్రవరంలో నిర్మించబూనిన (చిత్రం పూర్తికాలేదు లెండి!) 'వాలి సుగ్రీవ' చిత్రంలో పాట స్వరం కట్టడానికి, ఆరుపాటలకు ఆరుగురు నిష్ణాతులైన సంగీత దర్శకులను నియమించారు. ఈ చిత్రానికి పూర్వం నిడమర్తి సూరయ్యగారు దుర్గా సినీటోన్ స్టూడియో నిర్మించి 'సీతా కల్యాణం' చిత్రాన్ని నిర్మించారు.

వాహినీ, విజయా స్టూడియోల విస్తృతి చెన్నపట్లంలోని వడపళని ఆంధ్రా హాలీవుడ్‌గా ప్రఖ్యాతినొంది, హిందీ, బెంగాలీ, ఒరిస్సా, కర్ణాటక, కేరళవారిని, తెలుగు చిత్ర పారిశ్రామికులే స్టూడియోలు కట్టి, వసతులూ కల్పించి, ఆరు ఋతువులనూ ఒక వసంత ఋతు సమాగంగా రంజింపచేసారు. కర్ణాటక, మలయాళ ప్రభుత్వాలు తాయిలాలు (రాయితీలు) ఆశలు కల్పించినా కదలని యీ జగన్నాథ రథం, హైద్రాబాద్ ఆంధ్రాభిమానం ఎరచూపి, కుత్తుక కత్తిరించే నిబంధనలు పెట్టిన తరువాత ఆంధ్రావారిచేతుల్లోనే ఆంధ్రాహాలీవుడ్ కూలిపోయింది. 50. 60. 70 దశకాల్లోని తెలుగు సినిమా స్వర్ణయుగం కూలిపోయింది.

## ఆరంభకాలపు అపూరూప సంఘటనలు

### తెలుగువారి తొలిమూకీ

తెలుగువారు నిర్మించి తొలిమూకీ చిత్రం 'భీష్మ ప్రతిజ్ఞ' తొలి ఏడాది తయారైంది. ఈ సినిమాకి దర్శకత్వం వహించడమే కాకుండా భీష్మునిగా నటించి తొలి తెలుగు హీరోగా చరిత్రలో తొలి స్థానం సంపాదించుకున్నారు రఘుపతి సూర్యప్రకాష్. నిజానికి ఈయన తొలిచిత్రం 'మీనాక్షి కల్యాణం' మధురైలో ఈ మూకీ చిత్రంగా తయారైంది. అయితే విలియమ్‌సన్ కెమెరాలోని లెన్సులు సరిగా పనిచేయక పోవడంతో పాత్రధారుల శరీరాలు మాత్రమే కనబడి తలలు ఎగిరిపోయాయి. దాంతో సాంకేతిక లోపాలను సరిదిద్ది 1921 ప్రారంభంలో 'భీష్మ ప్రతిజ్ఞ' చిత్రం తీశారు ప్రకాష్. ఏలూరు నుంచి మోతే నారాయణరావు తన 'శ్రీరామాంజనేయ నాటక సమాజం' చెన్నయ్ రావడంతో ఆయనతో కలిసి 'గ్యారంటీ ఫిలిమ్ కంపెనీ' నెలకొల్పి ఆ నాటక సమాజం సభ్యులతో కొన్ని మూకీ చిత్రాలు తీశారు సూర్యప్రకాష్. తదనంతర కాలంలో దర్శకులుగా పేరొందిన చిత్తజల్లు పుల్లయ్య, వైవిరావు 'భీష్మప్రతిజ్ఞ'లో నటించడంతోపాటు దర్శకత్వ శాఖలో కూడా పనిచేశారు. ఈ చిత్రంలో గంగగా పెగ్గికాస్టిల్లో అనే ఆంగ్ల యువతి నటించడం గమనార్హం. 'గజేంద్రమోక్షం', 'మత్స్యావతారం' వంటి మూకీ చిత్రాలు నిర్మించి రఘుపతి సూర్యప్రకాష్ 1931లో టాకీలు వచ్చినా మూకీ చిత్ర నిర్మాణం మానలేదు. 1932లో విడుదలైన 'విష్ణులీల' ఆయన చివరి మూకీ చిత్రం.

ఆంధ్రదేశంలో తొలిపర్మనెంట్ థియేటర్ మారుతీ టాకీస్ విజయవాడలో ఆ ఏడాది 1921 అక్టోబర్ 23న మొదలైంది. మొదట్లో మూకీ చిత్రాలను ప్రదర్శించేవారు. భారతీయ తొలి టాకీ 'ఆలంఆరా' 1931 మార్చి 14న దేశంలోని ఇతర ప్రాంతాలతోపాటు మారుతీ టాకీసులో కూడా విడుదలైంది. పోతిన శ్రీనివాసరావు ఈ థియేటర్ అధిపతి.

చిత్తజల్లు పుల్లయ్య నిర్మించిన మూకీ చిత్రం 'మార్కండేయ' ఇదే ఏడాదే విడుదలైంది. కెమెరా, కొన్ని లైట్లు కొనుక్కొని వచ్చి కాకినాడలోని తన ఇంట్లో సెట్స్ వేసి పుల్లయ్య ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే తీసిన సినిమాను చూసుకోవడానికి థియేటర్లు లేకపోవడంతో కాకినాడలో 'సిటీ ఎలక్ట్రిక్ సినిమా' పేరుతో ఓ టూరింగ్ టాకీసుని ఆయన ప్రారంభించారు.

### తొలిటాకీ

తొలి తెలుగు టాకీ 'భక్త ప్రహ్లాద' ఈ ఏడాదే విడుదలైంది. 'భారత్ మూవీటోన్' (కృష్ణా ఫిలిమ్ కంపెనీ) అధినేత మాణిక్యాలాల్ సేఠ్ నిర్మించిన ఈ చిత్రానికి హెచ్‌ఎం రెడ్డి దర్శకుడు. తమిళటాకీ 'కాళిదాసు' చిత్రానికి కూడా ఆయన దర్శకత్వం వహించడంతో 'టాకీ టైగర్'గా రెడ్డి పేరొందారు. 20 రోజుల్లో, 20 వేల రూపాయల వ్యయంతో ముంబాయిలోని ఇంపీరియల్ స్టూడియోలో 'భక్తప్రహ్లాద' నిర్మాణం పూర్తియింది. ఇందులో హీరోయిన్‌గా నటించిన సురభి కమలాబాయి తొలి తెలుగు చిత్ర కథానాయికగా గుర్తింపు పొందారు.

### తొలితెర కష్ణుడు

ఎగ్జిబిటర్‌గా సినీ జీవితాన్ని ప్రారంభించిన పోతిన శ్రీనివాసరావు 1932లో చిత్ర నిర్మాణ రంగంలోకి దిగారు. సరస్వతీ మూవీటోన్ పతాకంపై స్వీయ దర్శకత్వంలో ఆయన నిర్మించిన 'పృథ్వీపుత్ర' లేక 'నరకాసుర వధ' చిత్రం 1933లో విడుదైంది. తెలుగువారి పెట్టుబడితో తయారైన తొలి సినిమా ఇదే. అంతేకాదు ఇందులో కృష్ణుని పాత్ర పోషించిన ఈలపాట రఘురామయ్య తొలి సినిమా కృష్ణుడుగా పేరొందారు.

తొలి తెలుగు టాకీ విడుదై ఏడాది తిరుగకుంబానే పోటీ చిత్రాల నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఇదే ఏడాది ఈస్టిండియా ఫిలిం కంపెనీ (కలకత్తా) ఇంపీరియల్ ఫిలిం కంపెనీ (ముంబాయి) **రామదాసు** కథను ఎన్నుకుని పోటాపోటీగా చిత్రాలు నిర్మించాయి. అయితే వీటిల్లో ఇంపీరియల్ ఫిలిం కంపెనీ వారి 'రామదాసు' చిత్రమే వెలుగు చూసింది. 1933 జూన్ 17న విడుదలయిన ఈ చిత్రంలో యడవల్లి సూర్యనారాయణ రామదాసుగా నటించారు. సిఎస్ఆర్ ఆంజనేయులు రామునిగా ఇంపీరియల్ ఫిలిం కంపెనీ రాజాశాండో దర్శకత్వంలో 'రామదాసు' చిత్రం నిర్మించింది. ఈ చిత్రం కొన్ని ప్రాంతాలో విడుదలైందనీ, అంతగా ఆడలేదని చెబుతారు కానీ ఆధారాలు లేవు.

అలాగే భారత్ మూవీటోన్ సంస్థ హెచ్‌ఎం రెడ్డి దర్శకత్వంలోను, ఈస్టిండియా కంపెనీ సి. పుల్లయ్య దర్శకత్వంలోను వేర్వేరుగా నిర్మించిన 'సతీ సావిత్రి' చిత్రాలు పోటాపోటీగా తయారయ్యాయి. వీటిల్లో పుల్లయ్య చిత్రం విజయవంతమైంది. అలాగే తెలుగు సినిమా పాటలు రికార్డుల రూపంలో రావడమన్నది 'సతీసావిత్రి' చిత్రంతో మొదలైంది.

### 'లవకుశ' రికార్డు

1934 ఫిబ్రవరి 9న విడుదలైన 'లవకుశ' చిత్రం కలెక్షన్ల చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించింది. సినిమా కోసం ఊళ్ల నుంచి బళ్లు కట్టుకుని రావడం ఈ చిత్రంతోనే మొదలయింది. 'లవకుశ' చిత్రానికి వసూలైన కలెక్షన్లు చూసి అనేకమంది నివ్వరపోవడమే కాకుండా సినిమా తీయాలనే కోరిక చాలా మందికి కలిగించింది. ఈ చిత్రలో సీతగా నటించిన సీనియర్ శ్రీరంజని ఎక్కడికి వెళ్లినా జనం హారతులు పట్టేవారు.

దక్షిణ భారతదేశంలో తయారైన తొలి తెలుగు చిత్రం 'సీతాకళ్యాణం' ఈ ఏడాది విడుదలైంది. బందరు (మచిలీపట్నం) లోని మినర్వా టాకీస్ అధినేత పినపాల వెంకటదాసు వేల్ పిక్చర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. తెలుగువారి పెట్టుబడితో, దక్షిణ భారతదేశంలో తయారైన తొలి తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించిన తొలి వ్యక్తి చిత్రపు నరసింహారావు చరిత్రలో స్థానం సంపాదించుకున్నారు.

### తొలి మహిళా నిర్మాత

తెలుగు చలనచిత్ర చరిత్రలోనే ఒక తెలుగు మహిళ తొలిసారిగా నిర్మించిన 'సతీ అనసూయ' చిత్రం ఈ ఏడాది అక్టోబర్ 4న విడుదలైంది. ఆమె పేరు దాసరి కోటిరత్నం. సినిమాలో టైటిల్ రోల్‌ని ఆమే పోషించారు. అహిన్ చౌదరి దర్శకత్వం వహించారు. (తరువాయి 22వ పేజీలో)

మారుతున్న కాలాన్ని ముందుగానే గ్రహించి కుటుంబ స్త్రీలు కళారంగ సేవ చేయాలనిన

# కొమ్మూరి పద్మావతి దేవి!

## - సినిమా నాటక రంగ నటీమణిగా తొలి ప్రవేశం చేసిన తరుణీమణి!!! -



**కూ**చిపూడి బ్రాహ్మణులు నృత్య, నాటక, రంగాలను ప్రాణంగా భావించి, ప్రఖ్యాతి నొందింపచేసిననూ, తమ యింటి స్త్రీలను రంగప్రవేశం చేయనీయలేదు. వారే కాదు ఆంధ్రదేశంలో ఏ కుటుంబ స్త్రీలూ రంగస్థలమ్మీదకానీ, సినీమాల్లోగానీ నటించడానికి అంగీకరించలేదు. ఇహ బ్రాహ్మణుల విషం వేతే చెప్పాలా? రంగస్థల నాటకాల్లో స్త్రీలు పాల్గొనని ఛాందసపు రోజులు.

ఆ రోజుల్లో బ్రాహ్మణకుటుంబంలోని ఆడపిల్లలు ప్రారంభపాఠశాల విద్యతోనూ, కళాభిమానం కలవారయితే ఇంట్లో హార్మోనియం, వీణలపై సంగీతమును అభ్యసింప చేసేవారు. అలాటి రోజులలో పద్మావతిగారి తల్లిదండ్రులు ఆమెను ఉన్నత విద్యనభ్యసింపచేసారు. అటు తరువాత సంస్కారవంతుడూ, విద్యావంతుడైన కొమ్మూరి వెంకట్రామయ్యగారితో వివాహం జరిపించారు. వెంకట్రామయ్యగారి అన్నగారు చలం అభ్యుదయ భావాలు కల రచయిత. పూర్తిపేరు గుడిపాటి వెంకటాచలం అయినప్పటికినీ 'చలం' అన్న మూడు అక్షఱాలు ఓ మహా ఆధునిక భావాలు కల రచయితగా సమాజంలో ఓ చలనం, సంచలనం తీసుకునివచ్చాయ్. పద్మావతీ దేవి విద్యావంతురాలు కావడం వలన, ఆమెలో ఆధునిక భావాలూ, కళలపై ఆసక్తి కలిగేట్టు చేసాయ్. ఆ రోజుల్లో ఆంగ్ల ఆంధ్ర నాటకాల్లో నటిస్తూన్న మరో సాంప్రదాయ వైష్ణవ కుటుంబంలో జన్మించిన రాఘవాచార్యులు, బళ్లారి రాఘవ అంటేనే కళాభిమాను లందరికీ ఎరుకగల సుప్రసిద్ధ రంగస్థల నటులు. ఆయన రంగస్థలమ్మీద నటించడానికి కుటుంబ స్త్రీలు ముందుకు రావాలనీ, ఇతర రాష్ట్రాల్లో ఎందరెందరో వచ్చి నటిస్తూ, నటనా రంగానికి వన్నె తెస్తున్నారని పలువేదికలపై చెప్పడం, చలంగారు కూడా స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందుకురావాలని చెప్పడంతో, పద్మావతీదేవవి నాటకరంగ గద్దె నెక్కారు. అనతికాలంలోనే ఆమె నాటకరంగంలో మంచి పేరుప్రఖ్యాతుల నార్జించారు. బళ్లారి రాఘవతో 'భక్తప్రహ్లాద' నాటకంలో రాఘవ హిరణ్యకశిపునిగానూ, పద్మావతీదేవి లీలావతిదేవిగాను నటించి, జనాన్ని మెప్పించారు. 'భక్తరామదాసు', చంద్రగుప్త ఆదిగాగల పౌరాణిక చారిత్రక నాటకాల్లోనూ 'తప్పెవరిది' వంటి సామాజిక నాటకాల్లోనూ మంచి నటీమణిగా ప్రజాభిమానం సంపాదించడమే గాకుండా, కరతాళధ్వనులతో అభినందించడంతో రంగస్థలిపై సంపాదించిన ప్రాచుర్యం సినిమా రంగంలోకి కాలూనేట్లు చేసింది. దానితో ఆమె గూడవల్లి రామబ్రహ్మంగారు దర్శకత్వంలో నిర్మించిన 'రైతుబిడ్డ' చిత్రంలో బళ్లారి రాఘవతోబాటు కొమ్మూరి పద్మావతీదేవి నటించడం, ఆ చిత్రం బ్రహ్మాండమైన సంచలన విజయం సృష్టించడంతో ఆమెను నటీమణిగా తెలుగు సినిమారంగం ప్రోత్సహించింది. పద్మావతీదేవి నటించిన చిత్రాల్లో ప్రముఖంగా చెప్పుకోదగినవి 'ద్రౌపదీ మాన సంరక్షణం' (మాన సంరక్షణం తెలుగువారు ఇష్టపడలేదు– ఆ కాలంలో వచ్చిన ద్రౌపదీ వస్త్రాపహరణం'ను ఆదరించారు. ఈ వ్యాసానికి విషయం అసందర్భంగావున్న వివరాలకు బోవడం లేదు.) 'రైతుబిడ్డ', 'సుమతి', 'పెద్దమనుషులు' చిత్రాలను ప్రముఖంగా చెప్పుకోవాలి. ఈ చిత్రాలలో కొమ్మూరి పద్మావతీదేవి అద్భుతంగా నటించారు.

నాటకాలవాళ్లు సినిమాలలోనూ, సినీమాలలో పేరుప్రఖ్యాతలు నొందినా, నాటక రంగాన్ని విడువనివారూ ఆనాడెందరో ఉన్నారు. ఈ సాంప్రదాయం తెలుగులో కన్నా, తమిళ, కర్ణాటకల్లోనే ఎక్కువగా పాటింపబడింది. పద్మావతీదేవి నటనను ఎందరో ఆదర్శంగా తీసుకుని విద్యావంతులైన స్త్రీలు నాటక సినిమా రంగాల్లో ప్రవేశించారు. పలు పాత్రల ప్రభావంతో మహిళలు విద్యావంతులు కావాలనీ, పాత సాంప్రదాయల ముసుగులో తమ అభివృద్ధికి తామే ఆటంకులు కారాదనీ ఆమె అనేక వేదికలపై, అనేకరీతుల్లో ఉపన్యసిస్తూ స్త్రీలలో చైతన్యం తెచ్చారు. స్త్రీకి కుటుంబం, ఆత్మీయత, అనురాగం, సంతానాన్ని కనడం, సంసారాన్ని చేస్తూనే స్త్రీల విద్యకూ, సంఘోన్నతికి కృషి చేయడం సాధ్యమని ఆచరణ రూపంగా నిరూపించారు. ఆమె విషయంలో కుటుంబ సహకారం, భర్త బంధువుల అడ్డుగోల పాటలేదు కాబట్టి ఆమె ఆచరిస్తూ, ఆదర్శంగా నిలువకలుగడం అనేక మహిళలకు ఆదర్శమైంది. తొలితరం నటీమణుల్లో కాలాన్ని హరించకుండా కార్యాచరణలో కృతకృత్యులయ్యారు. తోటిస్త్రీలకు మార్గనిర్దేశం చేసారు. ధైర్యాన్ని నూరిపోసారు. నేనెరింగినంత వరకూ ఆమె కుమారుడు సాంబశివరావు ప్రసిద్ధి చెందిన పత్రికా రచయిత, డిటెక్టివ్ నవలా రచయిత, కుమార్తె వరూధిని భర్త సుప్రసిద్ధ కథారచయిత 'చందమామ' సంపాదకునిగా ప్రఖ్యాతిగాంచిన కొడవటి కుటుంబరావుగారు. ఇహ గుడిపాటి వెంకటాచలం గార్ని గూర్చి సర్వులకూ విదితమే. 1908 సం॥ములో మద్రాసులో జన్మించిన పద్మావతీదేవి 1970 సం॥ములో స్వర్గస్తులయ్యారు. ●

---

(21వ పేజీ తరువాయి)

### బాలలతో తొలి సినిమా

ఈస్టిండియా ఫిలిం కంపెనీ సి. పుల్లయ్య దర్శకత్వంలో నిర్మించిన జంట చిత్రాలు 'సతీ అనసూయ – ధ్రువ విజయం' ఆ యేడాది మే 8న విడుదలయ్యాయి. ఇందులో 'సతీ అనసూయ' చిత్రంలో అందరూ బాలలే నటించడం విశేషం. తొలి తెలుగు బాల చిత్రం ఇదే. ఈ చిత్రంలో అనసూయగా నటించిన కృష్ణవేణి తదనంతర కాలంలో హీరోయిన్‌గా, నిర్మాతగా రాణించారు.

తెలుగుగడ్డపై తొలిసారిగా 'దుర్గా సినీటోన్' పేరుతో ఓ స్టూడియోను నెలకొల్పి, 'సంపూర్ణ రామాయణం' చిత్రాన్ని నిర్మించిన ఘనత నిడమర్తి సూరయ్య, వెంకట కృష్ణమూర్తి సోదరులకు దక్కుతుంది.

ఆంధ్రదేశంలో తయారైన తొలిటాకీ చిత్రం ఇదే. జంట దర్శకులు ఐ. నాగభూషణం, ఎన్.బి. నారాయణ దర్శకత్వంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంది.

తెలుగులో తొలి సాంఘిక చిత్రం 'ప్రేమవిజయం' ఈ సంవత్సరంలోనే విడుదలైంది. ప్రభల కృష్ణమూర్తి, గుంటూరు భానుమతి జంటగా నటించిన ఈ చిత్రానికి ద్వారకానాథ్ దర్శకుడు. కృత్తివెంటి నాగేశ్వరరావు, కొమ్మారెడ్డి నిర్మాతలు. అయితే ఆనాటి సాంఘిక చిత్రాల నడుమ ఈ సినిమా విజయం సాధించలేక పోయింది. బ్యాలెట్‌ద్వారా ప్రతిభ కలిగిన కళాకారులను ఎన్నుకొని సత్కరించం ఇదే ఏడాది ప్రారంభమైంది. మద్రాసు ఫిలిం సంస్థ నిర్వహించిన ఫిలింబ్యాలెట్‌లో మంగళగిరి శ్రీరంజని (లవకుశ) ఉత్తమనటిగా, ఉత్తమ నటునిగా వేమూరి గగ్గయ్య (కృష్ణలీలలు), ఉత్తమ చిత్రంగా 'కృష్ణలీలలు' ఎంపికయ్యాయి.

### తొలి జానపద చిత్రం


తొలి జానపదచిత్రం 'గులేబకావళి' ఆ ఏడాది విడుదలైంది. ముంబాయికి చెందిన కకూభాయ్ దేశాయ్ నిర్మాత, కాళ్లకూరి సదాశివరావు దర్శకుడు. మిత్తిపాటి బుచ్చి కామేశ్వరరావు, శకుంతల హీరోహీరోయిన్లు.

### 'మాలపిల్ల' సంచలనం

**తొ**లి తెలుగు విప్లవాత్మక చిత్రం 'మాలపిల్ల' ఆ ఏడాది సెప్టెంబర్ 23న విడుదలైంది. ఓ మాలపిల్లను ఒక బ్రాహ్మణ యువకుడు ప్రేమించి, పెళ్లి చేసుకోవడం ఈ చిత్ర ఇతివృత్తం. ఈ చిత్రం ఆంధ్రదేశంలో సంచలనం సృష్టించింది. ఒకేసారి ఎక్కువ థియేటర్లలో విడుదల చేసే పద్ధతికి శ్రీకారం చుట్టిన సంచలన సినిమా ఇదే. ●

# సాగర తీరం తరుక్కుపోతూంది!

## మానసం మండిపోతూంది!



| తీరాన్ని తింటున్న 'అభివృద్ధి' | | |
|---|---|---|
| – 500 మీటర్ల లోపల | | |
| | జనావాసాలు | 1262 |
| | నిర్మాణాలు | 1023 |
| | పోర్టులు (ఉన్నవి) | 143 |
| | పోర్టులు (రానున్నవి) | 76 |
| – 10 కి.మీ. పరిధి లోపల | | |
| | విద్యుత్కేంద్రాలు (ఉన్నవి) | 27 |
| | విద్యుత్కేంద్రాలు (రానున్నవి) | 59 |

*సుదీర్ఘమైన మనదేశ తీరప్రాంతం వెంటే పొడవునా దడికట్టి, పెద్ద దండ వేసినట్లు.. ఇలా చిన్న నత్తగుల్లల్లా, రంగురంగుల్లో కనబడుతున్నవేమి అనుకుంటున్నారా; అవన్నీ నత్తగుల్లలూ కాదు.. గులకరాళ్లూ కాదు! అభివృద్ధి పేరుతో ఆర్థికాభివృద్ధి మంత్రం పఠిస్తూ మన కోస్తా తీరం మొత్తాన్ని కొద్దికొద్దిగా కొరుక్కుతినేస్తున్న రకరకాల ప్రాజెక్టులు. అవి జనావాసాలు కావచ్చు. నిర్మాణాలు కావచ్చు. పోర్టులు కావచ్చు. వీటన్నింటినీ మించి తీరం మొత్తాన్ని ఆక్రమించేస్తున్న థర్మల్ కేంద్రాలు కావచ్చు. రూపమేదైనా ఫలితం ఒక్కటే. మన సముద్రతీరం సహజత్వాన్ని కోల్పోతుంది. తీరంలో మన జోక్యం పెరిగిపోతోంది. కోస్తా పర్యావరణం, అక్కడి జీవవైవిధ్యం, కడలి తల్లిని నమ్ముకున్న అక్కడి జీవితాలు.. అన్నీ అతలాకుతలం, అల్లకల్లోమైపోతున్నాయి.*

*అయితే మనకేంటి అనుకోవచ్చు. కానీ వీటి ఫలితం కోస్తాకే పరిమితం కాదు. 'అభివృద్ధి' పేరుతో తీరాన్ని ఆక్రమిస్తూ, ప్రకృతితో పరాచికాలు ఆడుతుండటం వల్ల ఫలితాలు అనూహ్యంగా ఉంటున్నాయి. సముద్రమట్టాలు పెరగటం, తరచూ పెనుగాలులు, తుపానులు.. ఇలా మొత్తం మన వాతావరణమే విధ్వంసం వైపు నడుస్తోందని గుర్తుచేసి తట్టిలేపుతోంది. 'ది ఛాలెంజ్డ్ కోస్ట్ ఆఫ్ ఇండియా' పేరుతో విడుదలైన తాజా నివేదిక! చూడండి.. మన రాష్ట్రంలోనూ కిక్కిరిసిన తీరాక్రమణలతో.. ఈ విధ్వంస చిత్రం.*

### హిమ విప్లవం వస్తుందని నేనెప్పుడో వ్రాసాను!

**హి**మాలయం లోంచి మంచు కరిగో, రాళ్లు విరిగో మరే కారణంగానో జలం పొంగుకుంటూ వస్తుంది. జలప్రళయంగా మారి జనవలయాన్ని చుట్టిచుట్టి, కొండలు కూలి, జనావాసాలనే ముంచివేస్తూంది. పొంచి ఉన్న ఆ ప్రమాదం ఎపుడో సమయం ఎంచుకుని ముంచివేస్తుందన్నాను. ఊహించినంత ప్రమాదమూ వచ్చి ఉత్తరఖండ రాష్ట్రాన్ని ఉజ్వల గంగ మహోజ్వల గంగగా మారి, శివుని జటాముడిని తప్పించుకుని ఉరుక్కున ఉరికిపడింది. ఆయన కేశాల్లాంటి శైవక్షేత్రాలు ఋషీకేశ్. గంగోత్రి, యమునోత్రి వంటి ధాత్రీభూత క్షేత్రాల్లోని జనులను, భవనాలను, రహదారులను, వాహనాలను వాహకులను ఉరకలు వేస్తు వెళ్లిన యాత్రీకులను మహా జలప్రళయంలో కలిపేసుకుంటున్నా, కేదారీశ్వరుడు గుడి నుంచీ బయటకు రాలేదు. ఎవరినీ సంరక్షించలేదు. ఆయనకు శక్తి లేకనా? కానేకాదు. ఎందరో ప్రజాపతులు దక్ష ప్రజాపతులుగా విర్రవీగుతూ, దైవానికి దక్కవలసిన ఆహూతులను అంతులేకుండా బొక్కేస్తున్నారు. ప్రకృతీ సంపదను కాజేస్తున్నారు. రోడ్లువేసి, భవనాలను పెంచి, ప్రాజెక్టులకై బ్రిడ్జీలు కట్టి, హిమపర్వత బండలను పిండి చేస్తున్నారు. కాలుష్యాలతో గంగా యమునలతో బాటు పవిత్రమైన హిమాలయాలనూ సహితమూ కలుషితం చేస్తున్నారు. కొండలను పిండిచేసి భవంతులు కడుతున్నారు. భయం లేకుండా హిమపాతాన్ని ఉండలుండలు చేసి బంతులాడుకుంటున్నారు. ఓ ప్రక్క రాజకీయ నాయకులు, మరోప్రక్క తీవ్రవాదులు మందుపాతరలు పెడుతున్నారు. నదీ సముద్రతీరాలను పారిశ్రామికంగా తీర్చిదిద్దడం కోసం, తీర ప్రాంతంలోని చెట్టూ చేమలను కొట్టేస్తున్నారు. పరిశ్రమలు విడిచే రసాయన నీరు, ప్రజలు విడిచే వ్యర్థ వస్తువులతో నదులెపుడో కలుషితం చెందగా, యిప్పుడు మహా సాగరాలే కలుషిత






నీటితో జలచరాల చావుకు కారణమువుతున్నాయ్. గంగప్రక్షాళనం అన్నారు. యమునప్రక్షాళన అన్నారు. గోదావరిప్రక్షాళనం అన్నారు. కృష్ణా ప్రక్షాళనమన్నారు. ఏదీ? ఎక్కడ? అవి పిల్లకాలువల కన్నా కనిష్టంగా నీటి పారుదలలే లేకుండా పోతున్నాయ్. నదీమతల్లులకు కోపం వచ్చిందో ఏమో ఉండిండి యిలా జల ప్రళయాలను సృష్టిస్తూ, ఊళ్ళకు ఊళ్ళను మింగేస్తున్నాయ్. ఆ వరదనీరయినా మనకు దక్కుతుందా– అంటూ పరదాలు కట్టుకుని, పరవళ్ళు తొక్కుతూ సాగరాలకే పోతుంది. ఇప్పుడా సాగరతీరాలను కూడా ఎలా ఎంతగా భ్రష్టుపట్టిస్తున్నామో గమనించండి. ఉత్తరాఖండ్ ప్రళయం చూస్తుంటే మరలా భూమి జలంముంపుకు గురియవుతుందా? హే శ్రీమన్నారాయణా! క్షీరసాగర శయనవాసా నీవే శరణమియ్యాలి. నీవెల శరణమిస్తావ్? మాది సెక్యులర్ దేశమనే పిక్యులర్ దేశం! నిన్ను పూజించము. కానీ నిన్ను గుడులు, గోపురాల్లో బంధించి, పూజా హారతులిచ్చి ఆ డబ్బులను మాత్రం మ్రింగేస్తాం. మరి నీ దయ పేదవారికి, మధ్య తరగతివారికి 'గయ'యే కదా? ●

















1. ఉత్తరాఖండ్ చమోలీ జిల్లాలోని గోవింద ఘాట్‌లో చిక్కుకున్న యాత్రికులను రక్షిస్తున్న ఐటీబీపీ జవాన్లు 2. గౌరీకుండ్‌లోని మందాకినీ నదిలో చిక్కుకున్న గుర్రాన్ని తాడు సహాయంతో బయటకు లాగుతున్న స్థానికులు 3. తన తల్లిని ముందుగా హెలికాప్టర్‌లో తరలించాల్సిందిగా బద్రీనాథ్ వద్ద జవానును వేడుకుంటున్న ఓ మహిళ 4. గంగా ఘాట్ సమీపంలో ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం

# సాయి సాయుజ్యం పొందిన ఆర్.ఆర్. నాధం!

## -గురువారం నాడే అసువులు వీడడం సాయిగురు భక్తికి నిదర్శనం!!-

భక్తశిఖామణి ఆర్.ఆర్. నాధం ఎక్కువగా ఉండేది తిరుమల. అయితే ఆ కొండమీది గుబ్బా మునిరత్నం దక్షిణ భారత ఆర్యవైశ్య వాసవీ కన్యకా పరమేశ్వరీ సత్రంలోని ఆయన కార్యాలయ గదిలో గదిచుట్టూ ఉన్న గోడల మీద ఉండేవో వివిధ భంగిమల షిర్డిసాయి చిత్రాలే! ఆ గది తలుపు తెరుచుకుని వెళ్లే ముందు వామదిశగా సాయినాధుని విగ్రహం, విగ్రహానికి ముంగిట వీభూతి, కుంకుమలే ఉంటాయి. ఆ సత్రంలో మకాము చేసి, వేకువన బయటకు వచ్చేవారు గానీ, భక్తశిఖామణి నాధం కార్యాలయం గదిలోకి వెళ్ళేవారుగానీ, గది బయట పాదరక్షలు విడిచి, నెన్నుదుట వీభూది కుంకుమలు పెట్టుకుని మందిరంలోనికి వెళ్ళినట్లు వెడతారు.



విశ్వంలో విశ్వదేవుడు తిరుమల వెంకటేశ్వరుడనీ, విశ్వగురుడు షిర్డీ సాయినాధు డనీ- ఆ రెండూ భవిష్యత్తులో ఇసుకవేస్తే రాలని దివ్యక్షేత్రాలు అవుతాయని నాలుగు దశాబ్దాల క్రితమే నాధం చెప్పారు. తిరుమలలో టి.టి.డి. కూడా చేయనంతటి నూరుగదుల (సకల వసతీ కరమైన) సత్రమును నిర్మించి, అప్పటి భారత ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్‌శర్మ చేతుల మీదుగా- తాజ్‌మహల్ అంత అందంగా నిర్మించారు. అర దశాబ్దం క్రితం షిర్డీలో సకల వసతీ సమృద్ధికరమైన 100 గదులు సత్రమును దక్షిణ భారత ఫలహార భోజనాదులు, వేడినీరు, శీతలోపకరణ వసతి గదులతో నిర్మించి, సత్రములోనే ఒక షిర్డీసాయి మందిరం నిర్మించి, సాయినాధుని మందిరంలో వలె నాలుగు హారతులూ జరపడం నే కళ్ళారా చూసాను.

**ఇక్కడో సత్యం చెప్పాలి! అది నాధానికి పునర్జన్మ యిచ్చిన విశేష విశేషణం!**

నాధానికి అకస్మాత్తుగా బ్రెయిన్‌స్ట్రోకు వచ్చింది. పక్షవాతం కూడా వచ్చి, కుడిచెయ్యి, కుడికాలూ, మాటాపడిపోయాయి. ఇంటికి తీసుకుని వచ్చిన తరువాత వాళ్ళు నాకు ఫోను చేసారు. ఉరుకులూ పరుగులతో వెళ్ళాను. ఆయన అచేతనంగా పడి ఉన్నాడు. ప్రక్కవారెవరో కాలూ, సేయీ, మాట రావడం కష్టం అన్నారు. ఆయన ప్రక్క షిర్డీసాయి ఫోటో ఉన్నది. నా మనమునకేదో తళుక్కున స్ఫురించింది. 'నాధంగారూ! మీకు నోటిమాట వస్తుంది. కొద్దిగా కాలు చేతి చలనం వస్తుంది. మీరు షిర్డీసాయి బాబా క్షేత్రంలో తిరుమలలో కట్టినట్టే సుందర సువిశాల సత్రమును కట్టి తీరుతానని నమస్కారం పెట్టుకోండి!' అన్నాను. విన్నవారు కొందరు నవ్వారు. నవ్విన నాపచేనే పండినట్టు, నాధం గారికి వాక్కు వచ్చింది. వాక్కులో ఝుంకారం పెరిగింది. చక్రాల కుర్చీలో కూర్చునే పనులన్నీ చకచకా పూర్తి చేసేవారు. ఐదు నక్షత్రాల సౌకర్యంగా షిర్డీసత్రం తీర్చబడింది.

నాధంగారిది ధృఢశరీరం, ధృఢవాక్కు ధృఢ సంకల్పం. ఈ సంవత్సరం ఫిబ్రవరి 5, 6ల్లో జరిపిన తిరుమల సత్రం వార్షికోత్స వాల్లో ధృఢంగా కొత్తపెళ్లికొడుకంత హుషారుగా ఉన్నారు. మార్చిలో శ్రీరామనవమి సెలిబ్రేషన్సు ట్రస్టు తరఫున శ్రీరామ నవమి మహోత్సవాలు చెన్నయ్‌లో జరిపించారు. జూలై 12న అక్షయ తృతీయ రోజున ఆచారప్పన్ వీథిలో షిర్డిసాయి ఆలయ కుంభాభిషేక మహోత్సవాన్ని దగ్గరుండి జరిపించారు. వారి బావ మరిది గోవిందరాజులు ఫోను చేసినపుడు, మీ బావ నాధం గారెలా ఉన్నారంటే, ఉత్సవాల అనన్తరం తిరిగి తిరుమల వెళ్ళిపోయారని చెప్పాడు. అక్క కౌసల్య ఆరోగ్యంగా ఉందని చెప్పాడు. 26 జూన్ గురువారం సాయంత్రం 5-30 గం॥లకు 'నాధం'గారు పోయారనే పిడుగువార్త వినలేకపోయాను. ఆ సమయంలో వ్రాస్తున్న నా కలం చేజారిపోయింది. ఈ వార్త చెప్పిన గొల్లపూడి మురళితో ఈ వార్త ఘోరం అన్నాను. కొంతసేపు అచేతనమయ్యాను. అప్పటిలా వెళ్ళే శక్తీ లేదు. ధైర్యమూలేదు. 'జాతస్య మరణం ధృవమ్' అంటారు. రెండు పర్యాయములు మరణాన్ని జయించిన భక్త శిరోమణి రాచమడుగు రంగనాధం మరణించడం నిజమా? 90' షడిలోకి వచ్చిన నాధాన్ని సాయినాధుడూ, వేంకటేశ్వరుడూ ఇంకో పది సంవత్సరాలు జీవింపజేస్తే శతంజీవి అయ్యేవాడే! ఇప్పుడు మాత్రం కాడా? శతంజీవే! ●

# పచ్చదనపు పైరులు వారిన దేశమేనా- అనే సందేహం వస్తున్నది

జంబూద్వీపంలో భరతఖండం ఎంతటి పుణ్యభూమి, కర్మభూమిగా ఎంతగా ప్రసిద్ధి చెందిందో- త్రిలింగదేశమైన తెలుగుదేశం అంతకన్నా ఆరాకులు ఎక్కువ చదివిన విజ్ఞానభూమి. పంట భూమీ కాకుండా ఫల వృక్ష భూమి, పాడి సంపదగల భూమి ఎన్నో అందమైన పర్వతాలు, వాటిల్లోని వాగులు, వాగుల వంక జనారోగ్యాన్ని కూర్చే ఔషధ మొక్కలూ, నిరంతరమూ ప్రవహించే జీవనదులు, కలిసికట్టుగ జీవించే వివిధ చేతివృత్తులవారూ, ఊరిపొలమేర దాటకుండానే దొరికే నిత్యావసర వస్తువులు, పరికరాలు, పచ్చకోక కట్టుకున్నట్టుగా ఉండే ప్రకృతీ పచ్చని పొలాలు, వాటిలో పశువుల కొట్టాలు, వాటి మలముతోనే తయారయ్యే ఎరువులు, భూమిని గిచ్చితే చాలు ఆకాశ గంగలా ఎగసివచ్చే నీరూ, నీటి సమృద్ధిని జూచి పొలములో నాటే నార్లూ! చేలో వరి, గోధుమలు, జొన్నలు పండిస్తుంటే- చేలగట్టపై కంది, పెసర, మినప పప్పుధాన్య మొక్కలు, చిన్నచిన్న బోయలలోనే దోసెల్లతో చక్కగ త్రాగడానికి నోటికి అందే తాగునీరు.

గ్రామాల్లో పెద్ద పెద్ద అరుగులు గల ఇళ్ళు, తాటాకుటింటి చూరులో గుచ్చంగా కట్టిన వరికంకెలు, వాటిని తినటానికి వచ్చే పక్షులూ, పొరుగూరి నుంచి వచ్చేవారు ఆ అరుగులపై విశ్రాంతి తీసుకుని, వారిచ్చిన చద్దన్నముతిని ఎండపొడరాకుండా తమ తమ నెలవులకు పోయే సౌకర్యం! పట్టణాలకు వెళ్లాలన్నా, పట్టణాల్లోని సినిమాలకు వెళ్ళాలన్నా ఒంగోలు గిత్తల వంటి రెండెండ్ల బండ్లు, వాటి కొమ్ములకు కట్టిన రంగురంగుల గుడ్డలూ, మెడలో కట్టిన గంటలతో ఘల్లుఘల్లుమని సవ్వడి చేస్తూ వెడుతుంటే **ఊరూ చేరాలీ, మనగిత్తలు ఉరకలు వేయాలి పరుగులు తీయాలీ** అనిపాడుకుంటూ వేగంగా వెడుతూంటే మనసు నీటి బుగ్గలా ఉబికి నర్తించినట్లు పొంగివచ్చే ఆనందమే ఆనందం.

అరుగలు మీదనో, పొలాల చెట్ల నీడనో పలకలపైన, నేలపైన, **అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ** రాస్తూ పొలానికి అమ్మ చద్దిన్నము తీసుకుని రాగానే **ఆఆ ఆఆం** అంటూ నోట్లో పెట్టించుకునే పిల్లలూ! విషయాలు చూస్తుంటే మనముండేది కదా బృందావన స్వర్గసీమ అనే ఆనాటి అనుభూతులను నెమరేసుకుంటూన్న రోజులు పోయాయి. ఈనాటి ఎడారులలా పచ్చదనం కోల్పోయిన భూములు, పంట కాలువల తోనూ నీటి బోదులూ, బోర్‌వెల్‌ల ధమ ధమలూ, ఎప్పుడు కరెంటు వస్తుందో ఎదురుచూచే పల్లె రైతు చకోరపు చూపులూ, మనం ఉన్నది ఆంధ్ర దేశమేనా అనిపిస్తూంటుంది.

ఇలా **దేశాన్ని మరుభూమిలా మార్చిన వారిని నాటుగొడ్డలితో నరకా లనిపిస్తుంది.** మొదట్నుంచీ ఆంధ్రదేశ వాసులు పరోపకార పరాయణత్వము లోనే జీవించారు. తాము జీవిస్తూ, ఇతర జీవులను జీవింపజేశారు. చీమకైనా హాని తలపెట్టని జాతి తెలుగుజాతి. నిరక్షరాస్యుల సంఖ్య ఎక్కువగా ఉన్ననూ, వేద పురాణేతిహాసాల సారాంశాన్ని పుక్కిట పట్టి ఉంచేవారు. పల్లెసీమల్లో మనిషీ, గొడ్డు గోదా సుఖంగా జీవిస్తూ, ధర్మశీలంతో ధర్మకార్యాలను నెరవేరుస్తూ **గోబ్రాహ్మణ హితాయిచ** యని తమ తమ వృత్తి ధర్మాలను అనుసరిస్తూ, కులా కాలుష్యన్నెఱిగినవారు కారు, సత్యం, ధర్మం, క్షమ, సహనాలతో పొలంపనులతో పగలంతా గడిపి, సాయంకాలానికి ఇంటికి చేరి శుచియై, ఆయా వూరి ఆలయములకు వెళ్లి ప్రార్ధనచేసి ఇంటికి వచ్చి, భార్యాపిల్లలతో సంతోషంగా కలిసి భుజించడం ఆనాటి అలవాటు. ఆడవాళ్ళు ఇచ్చకాలాడకుండా, అధ్యాత్మ రామాయణ కీర్తనలూ, భారత భాగవత పద్యాలూ పాడుకుంటూ, ఇరుగింటి పొరుగింటి వారలతో మంచి చెడులను మాట్లాడుకుంటూ సత్కాల క్షేపం చేసే దేశమే ఆంధ్రదేశం. సినిమాల్లో చూపించినట్లు, కక్షలూ, కార్పణ్యాలు, వాదాలు, వాజ్యాలుండేవికావు. ఊరిలోగానీ, ఊరిజనుల్లోగానీ ఏదైనా సమస్య ఉంటే ఊరిపెద్దలే రచ్చబండపై పరిష్కరించుకునే పద్ధతి ఉండేది. ●

**అమెరికా బడులలో చెప్పే తొలివాక్యం**

**TELL THE TRUTH!**

**సత్యమే చెప్పుము.**

**నిజానికిది భారతదేశ వేదవాక్కు!**
**సత్యం వద- ధర్మం చర!**
**సత్యం మాట్లాడు! ధర్మంగా నడుచుకో!**
**మన జన్మహక్కుగా ఉండే నీతి వాక్యాలు, పాశ్చాత్య దేశాలకు పారిపోయాయి!**




ఒక జాతి ఉనికి, మనుగడ, సమాచారం, సామాజిక ఐక్యత, విద్య, అభివృద్ధి తదితర అంశాలపై మాతృభాష ప్రభావం అమితంగా ఉంటుందని మానసిక, సామాజిక నిపుణులు ఏనాడో గుర్తించారు. ఈ నేపథ్యంలో మాతృభాష వాడకాన్ని అధికం చేయడంపై పలు ప్రాంతాల్లో ప్రచారోద్యమాలు కూడా ఊపందుకున్నాయి. మరీ ముఖ్యంగా చిన్నారులకు విద్యాబోధనలో మాతృభాష కీలకం అనే అంశాన్ని గుర్తించి, బహుభాషా వాడకాన్ని ప్రోత్సహించాలని, తద్వారా ఎన్నో భాషలు అంతరించి పోకుండా కాపాడుకోవచ్చునని భాషాశాస్త్రవేత్తలు సూచించారు.

## అంతరించిపోనున్న 6000 భాషలు!

మాతృభాష పరిరక్షణకు తగు చర్యలు తీసుకోని పక్షంలో ఈ శతాబ్ది చివరి నాటికి 6,000కు పైగా భాషలు అంతరించి పోనున్నాయని సామాజిక, భాషా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అంతరించిపోనున్న భాషలు 200కు పైగా భాషలు భారత దేశంలో ఉన్నట్లు వారి అంచనా. ఈ విధమైన నష్టాన్ని నివారించేందుకు యునెస్కో పలు చర్యలు చేపడుతున్నా ఫలితాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. అంతరించేపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న భాషలపై 2005లో ఒక అధ్యయనాన్ని నిర్వహించారు. దీని ప్రకారం సుమారు 473 భాషలు అంతరించి పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. వీటిని మాట్లాడేవారి సంఖ్య పదలు మొదలుకొని వేలల్లో మాత్రమే ఉంది. ఇలాంటి భాషలు అమెరికాలో 182, పసిఫిక్ దేశాల్లో 152, ఆసియా దేశాల్లో 84, ఆఫ్రికాలో 46, యూరప్‌లో 9 ఉన్నాయి. ఇక్కడ గమనించాల్సిన అంశం మరొకటి కూడా ఉంది. ఇండోనేషియాలో ఓ భాషను మాట్లాడేవారి సంఖ్య 20 లక్షలవరకూ ఉన్నప్పటికీ, వారంతా తమ పిల్లలకు ఇతర భాషలు నేర్పిస్తున్నారు. దాంతో వారి మాతృభాష అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. లాటిన్ భాష మాట్లాడేవారి సంఖ్య 30 వేలు మాత్రమే ఉన్నప్పటికీ వారంతా కూడా తమ పిల్లలకు అదే భాషను నేర్పిస్తున్నారు. దాంతో అది అంతరించిపోయే ముప్పు అవకాశాన్ని తక్కువగా ఎదుర్కొంటున్నది. హవాయిన్ భాష పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఆ భాషను మాట్లాడేవారు 1000కి మించి లేకపోయినప్పటికీ, వారంతా కూడా తమ పిల్లలకు అదే భాషను నేర్పిస్తున్నారు. ఆ భాష పరి రక్షణకు ప్రభుత్వం కూడా పలు చర్యలు తీసుకుంటున్నది. నేడు ప్రపంచ వ్యాప్తంగా 7,000 వరకూ భాషలు ఉన్నప్పటికీ వాటిలో సగం భాషల్లో, ఆయా భాషలను మాట్లాడేవారి సంఖ్య 3,000లకు మించి లేకపోవడం బాధాకరం. సంస్కృతాన్ని పలువురు మృత భాషగా పేర్కొంటున్నారు. దీనికి అర్థం ఆ భాష మాతృభాషగా గలవారి సంఖ్య అత్యంత అల్పస్థాయికి చేరుకోవడం. ఒక భాష మాతృభాష కావడం పలు రకాలుగా జరుగవచ్చు. క్రమంగా అంతరించిపోవడం మరోరకం. ప్రభుత్వ పరమైన వివక్షను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కిందిస్థాయి నుంచి అంతరించిపోవడం మరో రకం. ఇంట్లో మాతృభాషను విస్మరించడమే ఇందుకు కారణం. ఒక భాష మాట్లాడేవారందరినీ తుదముట్టించడం లింగ్విసైడ్‌గా చెబుతారు. వివిధ కారణావల్ల మన మాతృభాషకు చెందినవారు మరో భాషను ఎంచుకుంటున్నారు. రెండు మూడు తరాలు కాగానే వారి మాతృభాష కాస్తా మారిపోతుంది. ఒక భాషను మాట్లాడేవారు ఎక్కడున్నా ఆ భాషను విడువరాదు. తెలుగు మాతృభాష (ప్రథమ భాష) కలిగి వుండేవారు, హిందీ (దేశభాష)ని రెండవ భాషగాను, ఇంగ్లీషను (అంతర్జాతీయ భాష) మూడవ భాషగాను నేర్చుకోవాలి. ఈ విధానం మాతృభాష పరిరక్షణకు ఎంతగానో తోడ్పడగలదు. ●

### నేను నా భాషను మరిస్తే

*నేను గనుక నా భాషను, యాసను మరిస్తే-*
*నా ప్రజలు పాడిన పాటలను విస్మరిస్తే-*
*నాకు కళ్లు, చెవులు, నోరు ఉండి ఏ లాభం.*
*నా దేశ మట్టివాసనను నేను మరచిపోతే-*
*నే పుట్టిన మట్టికి మేలు చేయకపోతే-*
*నాకు చేతులుండీ ఏమి లాభం-*
*నేనెందుకు జీవిస్తున్నట్లు?*
*నా భాష ప్రయోజనం ఏముంది?*
*అర్థరహిత ఆలోచన వలదు*
*నా మాతృభాష నా తల్లికాదా?*

### ఏ భాష ఎంత మంది మాట్లాడుతున్నారు:

1. మాండరిన్ చైనీస్ – 112 కోట్లు
2. ఇంగ్లీషు – 48 కోట్లు
3. స్పానిష్ – 32 కోట్లు
5. ఫ్రెంచ్ – 27 కోట్లు
6. హిందీ/ఉర్దూ – 25 కోట్లు
7. అరబిక్– 22.1 కోట్లు
8. పోర్చుగ్రీసు – 18.8 కోట్లు
9. బెంగాలీ– 18.5 కోట్లు
10. పర్షియన్ – 16.9 కోట్లు
11. జపనీస్ – 13.3 కోట్లు
12. పంజాబీ– 13 కోట్లు
13. జర్మన్ – 10 కోట్లు

### మండలి బుద్ధప్రసాద్ అవిరళ కృషి!

ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమారరెడ్డి, శ్రీ మండలి బుద్ధప్రసాద్‌ను అధికార భాషా సంఘం అధ్యక్షులుగా నియమించిన తరువాత శ్రీ బుద్ధ ప్రసాద్ నిర్విరామంగా కృషి చేస్తూ, పాలన వ్యవహారాల్లోని పలు శాఖల్లో తెలుగులోనే సమాచారం అందిచ్చేట్టు ఒత్తిడిచేస్తున్నారు. పలు ప్రాంతాల్లోని పలు సమావేశాలకు వెళ్లి వారిని మాతృభాషాధ్యయనపరులుగా తీర్చిదిద్దుతున్నారు. అనేక సంఘాల, దేశాల సమన్వయకర్తగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాతృభాషా ప్రాచుర్యానికి అహరహం కృషి చేస్తున్నారు. డా॥ సామల రమేష్ వంటి భాషోద్యమకారులు మాతృభాషోద్యమం పట్టారు. తల్లిదండ్రుల్లో మార్పు వస్తేనే యువతలో మార్పు వస్తుంది. రాజకీయోద్యమాలను ప్రక్కనబెట్టి, వారు మాతృభాషాధ్యయన దిశగా మారిననాడే తెలుగు రాష్ట్రభాషే కాదు; జాతీయ ప్రపంచ భాషగా వరలుతుంది. వర్ధిల్లుతుంది.

*Compliments from*
**Sri Krishna Bhat**
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

# జీ.వి. రావ్ పేజీ

**(గోటేటి వేంకటేశ్వరరావు)**

**భగవంతుడే గనుక మిమ్మల్ని తన సంతానంలో ఏ ఒక్కరికైనా సహాయపడేట్లు అనుగ్రహిస్తే మీరు ధన్యజీవులు.**

**- స్వామి వివేకానంద**



మన ప్రకృతి మనకు దైవం. ప్రకృతే మనకు గురువు. మనకు పెద్దలు ఇవే నేర్పారు. మనవేదాలలో ఇదే చెప్పారు. అందుకనే ఏ మతంలో లేని విధంగా మన హిందూమతంలో చెట్టుని, పుట్టని, సూర్యుణ్ణి – చంద్రుణ్ణి, ఆకాశాన్ని– భూమిని, గాలిని– నీరుని, కొండని – నదిని, దేవుళ్ళుగా, దేవతలుగా కొలిచాం. కొలిచాము కాదు కొలవమని ప్రార్థించమని, నమస్కరించమని చెప్పారు. వాటిని మరచిపోయాం. మనం సుఖంగా బ్రతకడం కోసం ప్రకృతిపై వికృతంగా ఆలోచించడం ప్రారంభించాము. ప్రకృతి జాతిభేదములు లేకుండా జనులకు ఆశ్రయమిస్తూ సమత్వాన్ని చాటుతున్నాయి. చలి, ఎండ, వానలను శాంతంగా సహిస్తున్న గిరులను (కొండలను) మనకిష్టమొచ్చినట్టు రూపురేఖలు మార్చేస్తున్నాం. అందుకే ఇన్ని అనర్థాలు. ప్రకృతి తన నియమాన్ని పాటిస్తుంది. జంతువులు కూడా వాటి నియమాన్ని పాటిస్తున్నాయి. ఏ నియమం పాటించనివాడు మానవుడు. ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రాణనష్టం. ఇంతవరకూ కనీవిని ఎరుగనిది. గంగమ్మతల్లి ఇంతగా ఆగ్రహించడం ఎన్నడూ చూడనిది. ఈ ప్రభుత్వాలన్నీ గంగానది కాలుష్యాన్ని బాగు చేస్తాం అంటూ కొన్ని సంవత్సరాలుగా కబుర్లు చెబుతున్నారు. ఒక సాధువు ఆర్నెల్లు గంగానది కోసం నిరాహార దీక్ష చేస్తూ ప్రాణాలు విడిచాడు. ఆయన శాపమో, గంగమ్మతల్లి ఆగ్రహమో, శివుని కన్నెర్రో తెలియదుగాని నా ఊహ తెలిసాక ఇంతటి ప్రకృతి బీభత్సం చూడలేదు. ఎన్నో వరదలు గురించి విన్నాను. భూకంపాల గురించి విన్నాను. సునామీలు చూసాను. కానీ నిన్నటి బీభత్సం తలుచుకుంటే వళ్ళు గగుర్పొడుస్తోంది. ఇంతటి ఘోర ప్రమాదానికి మన ప్రభుత్వం స్పందించిన తీరు చాలా బాధాకరంగా వుంది. ఒకరినొకరు విమర్శించుకోవడం సంగతి అటుంచి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానమంత్రి, దేశహోంమంత్రి చుట్టపుచూపుగా కనీసం ఒక గంటసేపయినా ఆ జనులతో వుండి వారిని ఓదార్చకుండా, విమానం ఎక్కి ఏరియల్ సర్వే చేసేసి, పోయినవాడి ప్రాణాలకు రేటుకట్టి డబ్బులు ఇచ్చేస్తే పనయిపోయిందనుకునే నాయకులుండడం మన దౌర్భాగ్యం. బాధ్యతాయుతమైన అధికారులను అక్కడ వుంచి పనులను పర్యవేక్షించాల్సింది పోయి మేకప్‌లు వేసుకుని T.V. డిబేట్‌లలో పాల్గొనడం దారుణం. దేశప్రజల ప్రాణాలమీద రాజకీయాలు జరపటం అతి దారుణం.

ఆ గాలిలో కలిసిపోయిన ప్రాణాలు, ఆ నిస్సహాయ ప్రాణాల ఆర్తనాదాలు ఆకాశంలో ప్రతిధ్వనించి వుండే ఉంటాయి. అవి తప్పక వీరిని వెంటాడతాయి. చదువున్నా ఏ మాత్రం సంస్కారం లేని నాయకులు. నేను ఎన్నోమార్లు గమనించాను. ఒకరిపైఒకరు వీధి కుక్కల్లా పోట్లాడుకోవడం తప్ప, పకడ్బందీగా చేసినదేమీలేదు. జనం కూడా కొంతకాలానికి ఇవన్నీ మరచిపోతారు. గరిబీ హటావో, ఆమ్, ఆద్మీ, జైజవాన్ జైకిసాన్ అంటూ మంచి మంచి మాటలు చెప్పడమే తప్ప, ఓటుకోసం ప్రజలను నమ్మించి మోసపుచ్చే నాయకులే అధికశాతం వున్నారు. జైకిసాన్ అంటూ రైతును వారికి వారే ఉరివేసుకుని, ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకువచ్చాం. వారి గురించి పట్టించుకున్న నాయకుడు లేడు. ఇప్పుడు జవానులు మన కోసం, మనం సుఖంగా ఉండటం కోసం, అహర్నిశలూ మన భద్రత కోసం గస్తీ తిరుగుతూ ఉంటే, ఇక్కడ మనం విలాసవంతంగా జీవితం గడుపుతుండటం వారి త్యాగమే కారణం. ఈ మధ్య పాకిస్థాన్ వారు మన సైనికుల తలలను తెగనరికి ఊరేగింపుగా తీసుకువెళితే నోరుమూసుకుని కూర్చుని వున్నాం. ఇప్పుడు ఎనిమిది మంది సైనికులను మన సరిహద్దుకే వచ్చి చంపేస్తే చూస్తూ వూరుకున్నాం. సైనికులు ఇపుడు ఈ సామాన్యజనాన్ని వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాపాడుతున్నారు. టివిలో ఆ దృశ్యాలు చూస్తూ వుంటే ఏమివారి దేశభక్తి, ప్రజలపై వారికున్న ప్రేమ, వారికి ఈ దేశ ప్రజలపై వున్న అభిమానం, రేయింబవళ్ళు నిద్రలేకుండా శ్రమించారు; కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడారు. వారి కోసం ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారు. (హెలికాప్టర్ ప్రమాదంలో 8 మంది సైనికులు మరణించారు). ఒక్క నాయకుడు కూడా వారి గురించి ఒక్క మాట మాట్లాడలేదు. ఎంతసేపు సొంత డబ్బానే గాని, మొట్టమొదటగా ఈ భరతభూమిలో పుట్టిన ప్రతివాడూ ఇది నా దేశం, ఇది నా మాతృభాష, ఇది నా మతం, వీరు నా మనుషులు అనే భావనతో పెరగాలి. దేశభక్తిని పెంచుకోవాలి. ఆ భావమే లేనివాడు బ్రతికివున్నా శవంతో సమానమే. ఎందుకింత ఆవేశంగా రాయవలసి వచ్చిదంటే ఆ జవానులు యుద్ధ సమయాలలో వారి ప్రాణం పొగొట్టుకుంటూ కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు విడిచినవారవుతారు. కాని పైశాచిక పాకిస్థాన్ జవాన్లు మన భూభాగంలోకి వచ్చి, ఇద్దరు సైనికుల తలనరికి ఊరేగింపుగా వెళ్లడం రాక్షసత్వానికి నిదర్శనం. దానికి ఏమీ చేయకుండా కూర్చోవడం మన నాయకుల చేతకానితనం. ఆ ప్రాణాలకు విలువనివ్వకపోవడం బాధాకరం. అది సైనికులను దేశ విపత్కర పరిస్థితులలో సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడడానికి పంపించి, కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్నవారిని స్మరించుకోకుండా యువరాజుల గురించి, కాబోయే రాజుల గురించి పోట్లాడుకోవడం విడ్డూరం. జనసామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడాన్ని నేను పాపంగా పరిగణిస్తాను. అమాయక జనుల భావాలను గాయపరచడం, వారిని గురించి పట్టించుకోకపోవడం మన నాయకులకు అలవాటైపోయింది. భారతదేశంలో ఇలాటి పరిస్థితులు సంభవించినప్పుడల్లా, ఎవరికివారే నిలదొక్కుకున్నారే గాని ప్రభుత్వం అండగా వున్న దాఖలాలు బహు అరుదు. అలా పొరపాటున స్పందించినా, ఆ ప్రయోజనాలన్నీ నాయకుల అనుచరగణాలకు బంధు, మిత్రులకే దక్కాయి. ఈ భారతీయ జవానులు పేదలు, దీనులు, దుర్బలులను దేవుడిగా భావించి వారికి చేసిన సేవే వారికీ శ్రీరామరక్ష. ప్రాణాలు కాపాడబడిన ఆ ప్రజలు వారి పట్ల చూపించిన కృతజ్ఞతలే వారికి తరగని ఆస్తి. ఆ జవానులే కాక వారి రాబోయే తరాలవారికి కూడా కావాలసినంత పుణ్యాన్ని సంపాదించారు. అంతకన్న వారికింకేం కావాలి. నేను చెప్పిన ఈ భావనే నాకు ఆ జవానుల్లో కనిపించింది. వారు కర్తవ్యంలో వుండగా కనీసం టివి కెమెరాలవైపుకూ చూడటం లేదు. వారి ముందున్న లక్ష్యం అమాయకపు ప్రజల ప్రాణరక్షణే. ఆ జవానులది పరిపూర్ణ స్వార్థరాహిత్యం. అమాయక ప్రజల ప్రాణాలను రక్షించడమే కాకుండా ఒకతల్లిలా ఆ వేలమంది జనుల ఆకలి తీరుస్తూ (వంటలు చేస్తూ), తండ్రిగా వారిని అధైర్యపడవద్దని లాలిస్తూ, అక్కడే వారికి వైద్య సేవ చేస్తూ (వైద్యో నారాయణోహరి అన్నారు) ఆ సమయంలో ఆ జవానులను భగవంతునిగా భావిస్తూ అక్కడి జనులందరూ వారిపట్ల చూపే కృతజ్ఞతాభావం. వారి కళ్ళలో మెరిసే మెరుపు ఇవన్నీ చెప్పలేని అనుభూతులే. క్రికెట్ కప్ గెలిస్తే కోటిరూపాలయు ప్రకటిస్తాం. పిచ్చిగెంతులేస్తాం. సినిమావారికి రాజ్యసభ సీటులిచ్చి, పద్మశ్రీలు పద్మభూషణ్‌లు ఇచ్చి నెత్తికెక్కించుకుంటాం కానీ ప్రాణాలకు తెగించే జవానులకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వడం మరచిపోతున్నాం. ఏమైతేనేం సామాన్య ప్రజలకు ఈ జవానులు హీరోలు. ఆరాధ్యదైవాలు. ఆపద్బాంధవులు. సర్వశక్తిమంతుడైన ఆ భగవంతుడు తన సంతానానికి సహాయపడమని పంపించిన ధన్యజీవులు ఆ జవానులు. జైజవాన్, జైహింద్.

❊ ❊ ❊

చాలాకాలం తరువాత శ్రీ యు. విశ్వేశ్వరరావుగారిని ప్రపంచ తెలుగు సమాఖ్య సత్కార సభలో కలుసుకున్నాను. నాన్నగారితోపాటు ఆయన కోసమే ఆ సభకు వెళ్ళాను. నాన్నగారినిపలకరిస్తూ 'వెంకట్ ఎక్కడ' అని ఆయన ఆప్యాయంగా అడిగినప్పుడు ఇంకా మనం గుర్తున్నామే అనిపించింది. చిరునవ్వుతో భుజం తట్టి పలకరిస్తూ అక్కడున్నవారందరికీ గర్వంగా 'ప్రపంచ తెలుగు సమాఖ్య మొట్టమొదటి పాంప్లెంట్ వీరి ప్రెస్‌లోనే ప్రింట్ చేయించాం, బాబే చేసాడు' అంటూ ప్రశంసా పూర్వకంగా చెపుతుంటే నాకొకింత గర్వం కలిగిన మాట వాస్తవమే. ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అకాడమీవారు బిరుదు ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రపంచ తెలుగు సమాఖ్య తన మొట్టమొదటి సెక్రటరీ జనరల్‌ను గౌరవించడం ద్వారా తననితాను గౌరవించుకున్నట్టయ్యింది. ఈ సందర్భంగా నా ఆలోచన గతంలోకి వెళ్ళింది. ప్రపంచ తెలుగు సమాఖ్య బ్రోచర్, లెటర్‌పాడ్, రసీదు పుస్తకం ఇవన్నీ మా ప్రెస్‌లో కూర్చుని శ్రీవిశ్వేశ్వరరావుగారు, ఆయనతోపాటు B.S.R. కృష్ణగారు, వారితో నేను కనీసం ఒక వారం రోజులు, రోజూ సాయంత్రం 4 నుండి 6 వరకూ విశ్వేశ్వరరావుగారికి తృప్తికలిగేవరకు డిజైనులు మారుస్తూ ఆయన అనుకున్న విధంగా తీసుకుని వచ్చాం. నా వయస్సు కన్నా వారిద్దరి వయసు 3 పదులు పైనే వుంటాయి. కాని నా మాటకు గౌరవం ఇస్తూ ఆలోచన ఏదైనా చేసేవాడివి నువ్వే. నువ్వు కూడా ఆలోచించి బాగుంటేనే చెయ్యి అని నాకు పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చిన ఆ రోజులు గుర్తుకు వచ్చాయి. ఇలా ఇంతమంది పెద్దలతో కలిసి పనిచేసిన ఆ తీపి జ్ఞాపకాలన్నీ ఆరోజు ఆ సభలో గుర్తుకు వచ్చాయి. ఆ సభలో ఆయనలో నాకు ఏ మార్పు కనిపించలేదు చేతికర్ర తప్ప. అదే మాటతీరు, అదే గంభీరం. ●